# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 110 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం- 22 - ఏప్రిల్ - 2025


## తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి.

- తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.
- రానున్న రోజుల్లో ఎండలు మరింత అవకాశం ఉందని తెలిపింది.
- 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.


వివరాలు 2లో..

### రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలు... హైకోర్టులో కేటీఆర్‌కు భారీ ఊరట



- రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారంటూ కేటీఆర్ ఆరోపణ
- కాంగ్రెస్, రేవంత్ రెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ కేసు నమోదు
- ఆత్రం సుగుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఉట్నూరు పోలీసులు

## కేసీఆర్ పాలనే బెస్ట్..

## దశాబ్దంలో మారిన గ్రామాల రూపురేఖలు

- పదేండ్లపాటు పరుగులు పెట్టిన రాష్ట్ర ఆర్థిక రంగం
- జీఎస్డీపీ, తలసరి, జీఎస్టీ వసూళ్లలో గణనీయ వృద్ధి
- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆర్థికం అగమాగం
- 16 నెలల కాలంలో తగ్గిన ప్రజల కొనుగోలు శక్తి
- రవాణా శాఖ ఆదాయం పడిపోవడమే నిదర్శనం

హైదరాబాద్, : తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో పోల్చితే గత కేసీఆర్ పాలనే బాగున్నదని ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' పేర్కొంది. కేసీఆర్ పాలనలో గ్రామాల రూపురేఖలే మారిపోయాయని తెలిపింది.



వివరాలు 2లో..

బీఆర్ఎస్ హయాంలో పదేండ్లపాటు తెలంగాణ ఆర్థికరంగం పరుగులు పెట్టిందని గణాంకాలు సహా గ్రోక్ వివరించింది. కానీ, కాంగ్రెస్ 16 నెలల పాలనలోనే ఆదాయపరంగా రాష్ట్రం వెనుకబడిపోయిందని స్పష్టంచేసింది. ప్రభుత్వ విధానాల ఫలితంగా ప్రజల ఆదాయం తగ్గిందని.. దీంతో కొనుగోలు శక్తి క్షీణించిందని పేరొన్నది. ఇటీవల రవాణా శాఖ ఆదాయం తగ్గడాన్ని ఇందుకు ఒక ఉదాహరణగా పేరొన్నది. పదేండ్ల కేసీఆర్ పాలన, కాంగ్రెస్ 16 నెలల పాలనపై గ్రోక్ చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి.

### గ్రామాల్లో సంపూర్ణ పరివర్తన..

'తెలంగాణలో గత దశాబ్దంలో గ్రామీణాభివృద్ధి గణనీయమైన పురోగతి సాధించింది' అని గ్రోక్ తెలిపింది. కేసీఆర్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకున్నదని, బీఆర్ఎస్ పాలనలో పల్లెప్రగతి, గ్రామజ్యోతి వంటి కార్యక్రమాలు గ్రామాల్లో సంపూర్ణ పరివర్తనను తీసుకొచ్చాయని

## ఆ కేసులో కేటీఆర్‌కు బిగ్ రిలీఫ్..





మేడిగడ్డ బ్యారేజీపై డ్రోన్ ఎగురవేశారనే కారణంతో కేటీఆర్ సహా మరికొంతమందిపై మహదేవ్‌పూర్ పోలీస్టేషన్‌లో కేసు నమోదైంది.

ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

మేడిగడ్డ బ్యారేజీపై డ్రోన్ ఎగురవేశారనే కారణంతో కేటీఆర్ సహా మరికొంతమందిపై మహదేవ్‌పూర్ పోలీస్టేషన్‌లో కేసు నమోదైంది.

హైదరాబాద్, ఏప్రిల్ 21: సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది న్యాయస్థానం.

### ఏప్రిల్ 23న పదో తరగతి పరీక్షల ఫలితాలు



- ఉదయం 10 గంటలకు పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదల
- ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఓపెన్ స్కూల్ ఇంటర్ ఫలితాలను సైతం విడుదల

అమరావతి : ఏపీలో పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదలకు ముహూర్తం ఖరారైంది.

## 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి!

## వర్షాకాలంలో సైతం పనులు

- అసలు పోలవరం ప్రాజెక్టులో దయాఫ్రమ్ వాల్ ఉందో లేదో కూడా వైఎస్సార్సీపీ నేతలకు తెలియదని ఎద్దేవా
- ఈ ఏడాది డిసెంబర్ నాటికి దయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామన్న మంత్రి నిమ్మల
- రూ.990 కోట్లతో కొత్త దయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టాం.
- పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కూటమి ప్రభుత్వం వచ్చాక పరుగులుపెడుతోంది.


వివరాలు 2లో..

అమరావతి : పోలవరం ప్రాజెక్టు 2027 డిసెంబర్ నాటికి పూర్తి అయ్యేలా పనులు చేస్తున్నామని మంత్రి నిమ్మల రామనాయుడు తెలిపారు. సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా, ఈ ఏడాది డిసెంబర్ చివరినాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామన్నారు. రాజమహేంద్రవరంలో మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. జగన్ ఇరిగేషన్ శాఖలోనే రూ.18వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టి వెళ్లారని తెలిపారు. గత ప్రభుత్వం లష్కర్లకు ఏడాది జీతాలు బకాయిలు పెడితే కూటమి ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. "అసలు ప్రాజెక్టులో డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో కూడా వైఎస్సార్సీపీ నేతలకు తెలియదు.

### భారత ప్రజలపై పోప్ అభిమానం ఎంతో విలువైంది'

– మోదీ సహా పలువురి సంతాపం



- మత గురువు పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల మోదీ విచారం- పలువురు నేతల సంతాపం
- "పోప్ ఫ్రాన్సిస్ మరణం చాలా బాధాకరం.
- ప్రజలపై ఆయన అభిమానం ఎంతో విలువైంది" అంటూ ప్రధాని మోదీ రాసుకొచ్చారు.

### ఏప్రిల్ 22న తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాలు..



- ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు మంగళవారం విడుదల
- మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా విడుదల
- కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు
- మార్చి 5 నుంచి 25 వరకు జరిగిన పరీక్షలు
- 9.5 లక్షల మందికి పైగా హాజరు

### అమరావతిలో లక్ష కోట్ల పనులకు శ్రీకారం

## మంత్రి నారాయణ

- ప్రధాని సభకు 5 లక్షలమంది వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్న మంత్రి నారాయణ
- సభావేదిక వద్దకు చేరుకునేందుకు ఏడు రోడ్లు ఉన్నాయని వెల్లడి



అమరావతి : మే 2న రాజధాని అమరావతిలో లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ స్పష్టం చేశారు. రాజధానిలోని వేర్వేరు పనుల్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్టు మంత్రి వెల్లడించారు. ప్రధాని పర్యటన దృష్ట్యా ఏర్పాట్లపై మంత్రుల కమిటీలో వివిధ అంశాలను చర్చించామని తెలిపారు. ఇప్పటికే అధికారులందరికీ పర్యటన, హెలిపాడ్లు, బహిరంగ సభ, రోడ్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు ఇలా వేర్వేరు బాధ్యతలు అప్పగించామని వెల్లడించారు. ప్రధాని శ్రీకారం చుట్టిన తర్వాతి రోజు నుంచే పనులు ప్రారంభమవుతాయని మంత్రుల కమిటీ వెల్లడించింది. మోదీ పర్యటనను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కమిటీ ఆదేశించింది. అలాగే కూటమి పార్టీల నేతలు, ప్రజలు సైతం భారీగా తరలిరావాలని పిలుపునిచ్చింది.

### ప్రధాని మోదీ ఏపీ పర్యటన

## మంత్రులతో కూడిన ఆర్గనైజింగ్ కమిటీ భేటీ

- మంత్రులు నారాయణ, పయ్యావుల, లోకేశ్, సత్యకుమార్, మనోహర్, కొల్లు భేటీ
- రాజధాని పనుల శంకుస్థాపన, పెట్టుబడుల ప్రారంభోత్సవ కార్యక్రమాలపై సమీక్ష
- ఇరు వైపులా రైతులు, మహిళలు నిలబడి పీఎం మోదీకి పూలు చల్లుతూ స్వాగతం పలకనున్నారు.



అమరావతి : రాజధాని పనుల శంకుస్థాపన కోసం ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్ల పై మంత్రులతో కూడిన ఆర్గనైజింగ్ కమిటీ సమావేశమయ్యింది. మే 2 తేదీన ప్రధాని పర్యటన ఏర్పాట్ల పై మంత్రులు నారాయణ, పయ్యావుల, నారా లోకేశ్, సత్య కుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, పలు శాఖల ఉన్నతాధికారులతో కూడిన ఆర్గనైజింగ్ కమిటీ భేటీ అయ్యింది.

## ప్రధాని మోదీ ఏపీ పర్యటన
## - మంత్రులతో కూడిన ఆర్గనైజింగ్ కమిటీ భేటీ

మొదటి పేజి తరువాయి

ప్రధాని పర్యటన రాష్ట్ర నోడల్ అధికారి జి.వీరపాండియన్ సహా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని నిర్మాణ పనుల శంకుస్థాపన, పెట్టుబడులు ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ పై సమీక్షించారు. ప్రధాని మోదీ పర్యటన విజయవంతం అయ్యేలా ఏర్పాట్లు చేసేందుకు మంత్రుల ఆర్గనైజింగ్ కమిటీ అవసరమైన ఆదేశాలు జారీ చేయనుంది. 5 లక్షల మంది పాల్గొనేలా : మరోవైపు అమరావతి పనుల పునః ప్రారంభానికి మే రెండో తేదీన ప్రధాని మోదీ రానున్న దృష్ట్యా భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. మోదీ సభకు సుమారు 5 లక్షల మంది పాల్గొనేలా, ప్రధాన వేదిక వద్ద 50 వేల మంది కూర్చునేలా, లక్ష మంది రోడ్ల వెంబడి నిలబడి ప్రధానికి స్వాగతం పలికేలా ప్లానే చేస్తున్నారు. మే 2న సాయంత్రం 4 గంటలకు అమరాతి పనులను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. సచివాలయం వెనక ఏర్పాటు చేస్తున్న బహిరంగసభ వేదిక వద్ద నుంచే పనులను ప్రారంభించనున్నారు. 250 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో : మోదీ పర్యటన దృష్ట్యా వీఐపీలతో పాటు ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేందుకు 9 రహదార్లను గుర్తించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఏలూరు, ప్రకాశం సమీప జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 250 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాన వేదిక తూర్పు అభిముఖంగా ఉండనుంది. వర్షం పడినా కూడా ఇబ్బంది లేకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు వేస్తున్నారు. వీఐపీ పార్కింగ్‌కు 10 ఎకరాలు, వేదికల కోసం 28 ఎకరాలను అధికారులు కేటాయించారు. నాలుగు హెలీప్యాడ్లు : పీఎం మోదీతో పాటు ప్రముఖుల కోసం 4 హెలీప్యాడ్లు అవసరం కాగా, సచివాలయం ఎదుట ఇప్పటికే మూడు హెలీప్యాడ్లు ఉన్నాయి. వీటికి అదనంగా మరొకటి రెడీ చేస్తున్నారు. హెలీప్యాడ్ నుంచి వేదిక వరకు ఇరు వైపులా రైతులు, మహిళలు నిలబడి పీఎం మోదీకి పూలు చల్లుతూ స్వాగతం పలకనున్నారు.

## రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలు...
## హైకోర్టులో కేటీఆర్‌కు భారీ ఊరట

హైదరాబాద్ : తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఊరట లభించింది. ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఆత్రం సుగుణ ఫిర్యాదు మేరకు 2024 సెప్టెంబర్‌లో ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదైంది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడుతోందని ఉట్నూరులో జరిగిన ఒక సభలో కేటీఆర్ ఆరోపణలు చేశారు. దేశంలో రాబోయే ఎన్నికల నిధుల కోసం మూసీ ప్రాజెక్టును రిజర్వ్ బ్యాంక్‌లా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. కేటీఆర్ చేసిన ఆరోపణలపై ఆత్రం సుగుణ ఫిర్యాదు చేశారు. తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగేలా కేటీఆర్ వ్యాఖ్యలు చేశారంటూ ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయిని తగ్గించేలా నిరాధారమైన ఆరోపణలు చేసిన కేటీఆర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కేసును హైకోర్టు తాజాగా కొట్టివేసింది.

## ఏప్రిల్ 22న తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాలు..

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను మంగళవారం (ఏప్రిల్ 22న) మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాల పరీక్ష ఫలితాల కోసం లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వివరాలను వెల్లడించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ఫలితాలను విడుదల చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా హాజరవుతారని పేర్కొన్నారు. ఫలితాల విడుదలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 5వ తేదీ నుంచి మార్చి 25వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు సుమారు 9.5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలు విడుదలైన తర్వాత విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్‌ను ఉపయోగించి అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని అధికారులు సూచించారు.

## ఏప్రిల్ 23న పదో తరగతి పరీక్షల ఫలితాలు

ఏప్రిల్ 23న ఉదయం 10 గంటలకు ఈ ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కేవీ శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలతో పాటు ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఓపెన్ స్కూల్ ఇంటర్ ఫలితాలను సైతం విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఫలితాలను ఈ విధంగా చూసుకోవచ్చు : అభ్యర్థులు తమ ఫలితాలను వెబ్‌సైట్‌లతో పాటు 'మన మిత్ర' వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఈ ఏడాది పబ్లిక్ పరీక్షలకు దాదాపు 6 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరైన విషయం తెలిసిందే. 'మన మిత్ర' వాట్సప్ ద్వారా : అభ్యర్థులు తమ మొబైల్ ఫోన్‌లోని వాట్సప్‌లో 9552300009 నంబర్‌కు ' అని మెసేజ్ పంపి, విద్యా సేవలను ఎంచుకుని, ఆపై పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఎంచుకుని, రోల్ నంబర్‌ను నమోదు చేయడం ద్వారా ఫలితాల పీడీఎఫ్ కాపీని పొందవచ్చు. అలాగే, సంబంధిత పాఠశాలల ప్రధానో పాధ్యాయులు తమ పాఠశాల లాగిన్‌ల ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మొబైల్ యాప్ ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థుల లాగిన్‌ల ద్వారా ఫలితాలు పొందే సౌలభ్యం కల్పించినట్లు అధికారులు వెల్లడించారు.

## 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి!
## - వర్షాకాలంలో సైతం పనులు

దానిపై వారికి అవగాహన కూడా లేదు. గతంలో చంద్రబాబు రూ.430 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే జగన్ విధ్వంసం చేశాడు. రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టాం. రెండు కట్టర్లు, రెండు గ్రాబర్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఏప్రిల్ 20 నాటికి 202 మీటర్లకుపైగా వాల్ నిర్మాణ పనులు పూర్తి చేశాం. ఏప్రిల్ 30 కల్లా మూడో కట్టర్ అందుబాటులోకి వస్తుంది. వర్షాకాలంలో సైతం పనులు జరిగేలా, ఎగువ కాఫర్ డ్యామ్‌ను బలోపేతం చేయడానికి బట్రస్ డ్యామ్ మే నెలకల్లా పూర్తి చేస్తాం. డయాఫ్రమ్ వాల్ పూర్తయ్యే వరకు వేచి చూడకుండా సమాంతరంగా గ్యాప్-1 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణాన్ని ఏప్రిల్‌లో మొదలుపెట్టాం. గ్యాప్-2 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు ఈ ఏడాది నవంబర్ 30లోగా మొదలుపెట్టేలా సీఎం చంద్రబాబు ప్రణాళికను అమలు చేస్తాం"అని మంత్రి నిమ్మల తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కూటమి ప్రభుత్వం వచ్చాక పరుగులుపెడుతోంది. సవాళ్లను దాటుకొని ముందడుగు వేస్తోంది. 9 నెలల కాలంలోనే ప్రాజెక్టు మొత్తం మీద 6.11 శాతం పనులు జరిగాయి. జగన్ హయాం ఐదేళ్లలో మాత్రం 11.58 శాతం పనులు మాత్రమే చేశారు. కూటమి ప్రభుత్వంలో 9 నెలల్లోనే అందులో సగం పనులు పూర్తి చేసింది. ప్రధాన డ్యాంలో 3.80 శాతం భూసేకరణ, పునరావాసానికి సంబంధించి 2.56 శాతం మేర పురోగతి కనిపిస్తోంది.

## ఆ కేసులో కేటీఆర్‌కు బిగ్ రిలీఫ్..

మరి ఇంతకీ ఆయనపై ఏం కేసు పెట్టారు.. హైకోర్టు ఏ కేసును కొట్టేసింది.. పూర్తి వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం. మేడిగడ్డ బ్యారేజీపై డ్రోన్ ఎగురవేశారనే కారణంతో కేటీఆర్ సహా మరికొంతమందిపై మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అయితే, ఈ కేసును సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. గత కొంతకాలంగా ఈ వ్యవహారంపై హైకోర్టులో విచారణ జరుగుతోంది. సోమవారం కూడా కోర్టులో విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమేమీ కాదని కేటీఆర్ తరఫు న్యాయవాది టీవీ రమణారావు వాదించారు. రాజకీయ కక్షతనే కేసు నమోదు చేశారని న్యాయవాది టీవీ రమణ కోర్టుకు తెలిపారు. దీనికి రియాక్ట్ అయిన పబ్లిక్ ప్రాసిక్యూటర్.. డ్రోన్ ఎగురవేయడం డ్యామ్ భద్రతకే ప్రమాదమన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. కేటీఆర్‌పై మహదేవ్‌పూర్ పోలీసులు నమోదు చేసిన కేసులను కొట్టేసింది. ఈ మేరకు తీర్పు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. మేడిగడ్డ బ్యారేజీ కూలిపోయిందంటూ, బీఆర్ఎస్ అవినీతికి ఇదే నిదర్శనం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కేటీఆర్.. తమ పార్టీ నేతలతో కలిసి జూన్‌లో భూపాలపల్లి జిల్లా మహదేవ్?పూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు. ఆ టైమ్ లో బీఆర్ఎస్ కార్యకర్తలు కొందరు డ్రోన్ ఎగురవేసి మేడిగడ్డ బ్యారేజీ వీడియోలు తీశారు. ఆ వీడియోలను యూట్యూబ్, ఫేస్ బుక్, ఎక్స్ తదితర సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌లో అప్ లోడ్ చేశారు. దాంతో అవి కాస్తా వైరల్ అయ్యాయి. ఈ వీడియోలను పోస్ట్ చూస్తే.. మేడిగడ్డ బ్యారేజీకి ఏం కాలేదని, పెద్ద ఎత్తున వరద వచ్చినా తట్టుకున్నదని, ప్రభుత్వం కావాలనే మేడిగడ్డపై రాజకీయం చేస్తుందని ప్రచారం చేశారు. అయితే, డ్రోన్ కెమెరాతో వీడియో చిత్రీకరణకు బీఆర్ఎస్ ముందస్తు అనుమతి తీసుకోలేదంటూ ఇరిగేషన్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేటీఆర్, బాల్క సుమన్, గండ్ర వెంకటరమణా రెడ్డి సహా పలువురిపై మహదేవ్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## అమరావతిలో లక్ష కోట్ల
## పనులకు శ్రీకారం: మంత్రి నారాయణ

ప్రధాని అమరావతి పర్యటన ఏర్పాట్లపై మంత్రుల కమిటీ విజయవాడలోని జలవనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమావేశమైంది. సమావేశానికి మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఆర్డీఏ, ఆయా శాఖల అధికారులు, ఇప్పటికే సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో వేసిన నిర్వహణ కమిటీ, ఇతర పోలీస్ అధికారులు హాజరయ్యారు. మే 2న ప్రధాని పర్యటన ఏర్పాట్లపై కసరత్తును వేగవంతం చేయాలని ఆదేశించిన కమిటీ యుద్ధప్రతిపాదికన పనులు పూర్తిచేయాలని స్పష్టం చేసింది. భారీ బహిరంగ సభ ఏర్పాట్లు, హెలిప్యాడ్లు, సభకు వచ్చే రహదారులు, రోడ్ షోలో సమన్వయంపై మంత్రులు చర్చించారు. సభకు సుమారు 5 లక్షల మంది వస్తారన్న మంత్రుల కమిటీ అందుకు తగినట్లుగా భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. ప్రధాని ప్రారంభోత్సవం తర్వాత పనులు ఊపందుకుంటాయని మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అమరావతి పునర్నిర్మాణ వేదిక నుంచి లక్ష కోట్ల పనులకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవం చేస్తారన్న మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్రాభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ సభకు ఆహ్వానితులేనని స్పష్టం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి.

మొదటి పేజి తరువాయి



అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. పలు చోట్ల 35 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మిట్ట మధ్యాహ్నం బయట తిరగాలంటే ఆలోచించాల్సి పరిస్థితి ఏర్పడింది. రాత్రిళ్లు వర్షం పడే సూచనలు కనిపించినా.. పగలు మాత్రం ఎండలు మండిపోతున్నాయి. వారంలో కనీసం ఒకసారైనా వర్షం పడుతోంది. అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. వర్షం పడ్డ మరుసటి రోజు నుంచి వాతావరణం పొడిగా మారుతోంది. ఎండలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే విశాఖపట్నం వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు సోమవారం విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాలలో పొడి వాతవరణం కొనసాగుతుందన్నారు. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే, రెండు మూడు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యే ఆవకాశం ఉందని అన్నారు. అక్కడక్కడ ఉరుములు మెరుపులతో పాటు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే ఆవకాశం ఉందని కూడా అన్నారు. ఉష్ణోగ్రతలు, కనిష్టంగా 28 డిగ్రీలు, గరిష్టంగా 40 డిగ్రీల మధ్య నమోదయ్యే ఆవకాశం ఉందని వెల్లడించారు. వేడి, ఉక్కపోతల ప్రభావం తీవ్రంగా ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు.

అల్లాడిస్తున్న అకాల వర్షాలు

ఎండకాలం అన్నమాటే కానీ, మధ్య మధ్యలో వర్షాలు పడుతూనే ఉన్నాయి. అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంటలు కోతలకు వచ్చిన సమయంలో వర్షాలు పడటం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన కారణంగా అయ్యవారిపల్లి, వెలుగొమ్మల గ్రామాల్లో 300 ఎకరాల వరి పంటనష్టం సంభవించింది. 412 మంది అన్నదాతలు నష్టాలపాలయ్యారు. ఆ గ్రామాల్లోనే 8 ఎకరాల్లో మొక్కజొన్న, మరో 8 ఎకరాల్లో మామిడి తోట దెబ్బతింది. పంటలు చేతికి వచ్చే సమయంలో ఇలా జరగటంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారు.

# భారత ప్రజలపై పోప్ అభిమానం ఎంతో విలువైంది'

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూసిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ జాతీయధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా పలువురు నాయకులు సోషల్?మీడియాలో విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు సంతాపం తెలుపుతూ సోమవారం పోస్టులు పెట్టారు.

### బాధితుల్లో ఆశ అనే స్ఫూర్తిని రగిలించిన పోప్?: మోదీ

"పోప్ ఫ్రాన్సిస్ మరణం చాలా బాధాకరం. మిలియన్ల మంది కరుణ, మానవత్వం, ఆధ్యాత్మిక ధైర్యానికి ప్రతీకగా గుర్తుండిపోతారు. చిన్న వయసు నుంచే ఆయన క్రీస్తు ఆశయాల కోసం పనిచేశారు. పేదలు, విధివంచితుల కోసం ఆయన సేవలు చేశారు. బాధితుల్లో ఆయన ఆశ అనే స్ఫూర్తిని రగిలించారు. నేను ఆయనతో భేటీ అయినప్పుడు అన్నివిధాలా, సమ్మిళిత అభివృద్ధి విషయంలో నిబద్ధత నన్ను ప్రభావితం చేసింది. భారత ప్రజలపై ఆయన అభిమానం ఎంతో విలువైంది" అంటూ ప్రధాని మోదీ రాసుకొచ్చారు.

### విలువైన వారసత్వాన్ని వదిలి వెళ్లిన పోప్: ఖర్గే

"పోప్ ఫ్రాన్సిస్ మరణంతో ప్రపంచం మొత్తం విచారంలో ఉంది. ఆయన శాంతి, సామరస్యాన్ని పెంపొందించడంలో మద్దతు ఇచ్చి అన్ని రకాల వివక్షతను అంతం చేయడం, ఆర్థిక అసమానతలను తగ్గించడం వంటి విషయాలపై గొప్ప ప్రభావాన్ని చూపారు. పోప్ ఫ్రాన్సిస్ నిజంగా ఒక ఐకానిక్ వ్యక్తిత్వం, మానవతావాది, చాలా విలువైన వారసత్వాన్ని వదిలి వెళ్లారు" అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ""పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై చాలా శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షల మందికి ఆయనో స్ఫూర్తిదాత"

### - ప్రియాంకా గాంధీ వాద్రా, లోక్‌సభ ఎంపీ

### ముఖ్యమంత్రుల విచారం



పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విచారం వ్యక్తం చేశారు. పోప్ సేవలను కొనియాడారు. "పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు. ఆయన మహెూన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత కృషి చేశారు. ప్రపంచ శాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం

# కేసీఆర్ పాలనే బెస్ట్.. దశాబ్దంలో మారిన గ్రామాల రూపురేఖలు

మొదటి పేజి తరువాయి

తెలిపింది. స్వపరిపాలన, ఆర్థిక సాధికారత వంటి అంశాల్లో గుణాత్మకమైన మార్పులు కనిపించాయని పేరొన్నది. ఈ పురోగతిలో కేసీఆర్ ప్రభుత్వం కీలకపాత్ర పోషించిందని తెలిపింది. 2014 నుంచి 2023 వరకు చేపట్టిన అనేక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల స్థితిగతులను మెరుగుపరిచాయని వెల్లడించింది.

### కాంగ్రెస్ పాలనలో 11వ స్థానానికి..

కాంగ్రెస్ హయాంలో తలసరి ఆదాయ వృద్ధి సైతం పడిపోయిందని గ్రోక్ పేర్కొంది. బీఆర్ఎస్ పాలనలో తలసరి ఆదాయం వేగంగా, స్థిరంగా పెరిగిందని, తెలంగాణను దేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రాల స్థాయికి కేసీఆర్ ప్రభుత్వం తీసుకెళ్లిందని గ్రోక్ వెల్లడించింది. 2014-15లో తలసరి ఆదాయం రూ.1,24,104గా ఉండగా, 2023-24 నాటికి రూ.3,47,229కు చేరిందని తెలిపింది. తొమ్మిదేండ్లలో దాదాపు 180% వృద్ధిని నమోదు చేసిందని, సంవత్సరానికి సగటున 12-15% వృద్ధిరేటు సాధించిందని అభినందించింది. కాంగ్రెస్ 16 నెలల పాలనలో తలసరి ఆదాయ వృద్ధిరేటు గణనీయంగా తగ్గిందని గ్రోక్ స్పష్టంచేసింది. ఆర్థిక స్తబ్ధత సూచనలు కనిపిస్తున్నాయని తెలిపింది. 2024-25లో తలసరి ఆదాయ వృద్ధిరేటు 9.61 శాతంగా నమోదైందని, ఇది 2023-24లో 14.1%, 2022-23లో 16.2 శాతంతో పోలిస్తే చాలా తకువని పేర్కొంది. 16 నెలల కాలంలో సగటు వృద్ధిరేటు 6-7% మాత్రమే ఉండవచ్చని అంచనా వేసింది. 2024-25లో జాతీయ తలసరి ఆదాయ వృద్ధి 8-9% ఉంటుందని, తెలంగాణ ఈ సగటును అందుకోలేకపోయిందని తెలిపింది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 2023-24 వరకు రాష్ట్రాల తలసరి ఆదాయ వృద్ధిలో టాప్-5లో ఉన్న తెలంగాణ, 2024-25లో 11వ స్థానానికి పడిపోయిందని వెల్లడించింది. మూలధన వ్యయం తగ్గడం (రూ.44,252 కోట్ల నుంచి రూ.32,745 కోట్లకు), 16 నెలల్లో రూ.లక్షన్నర కోట్లు అప్పులు చేయడం, జీఎస్టీ వసూళ్లు తగ్గడం వంటివి ఇందుకు కారణాలుగా తెలిపింది.

జీఎస్టీ వసూళ్లు ఆందోళనకరం

కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జీఎస్టీ వసూళ్లు భారీగా తగ్గాయని కూడా గ్రోక్ తెలిపింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో జీఎస్టీ వసూళ్ల వృద్ధిని పోల్చితే స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తుందని వివరించింది. కేసీఆర్ ప్రభుత్వంలో జీఎస్టీ వసూళ్లు స్థిరమైన వృద్ధిని సాధించాయని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంలో ఇది కీలకపాత్ర పోషించిందని గ్రోక్ పేరొన్నది. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి, తెలంగాణ జీఎస్టీ వసూళ్లు సంవత్సరానికి సగటున 15-20% వృద్ధిరేటు సాధించిందని తెలిపింది. జాతీయ సగటు వృద్ధిరేటు (10-12%) కంటే ఎకువ సాధించడం విశేషమని అభినందించింది.కాంగ్రెస్ ప్రభుత్వంలో జీఎస్టీ వసూళ్ల వృది తగ్గిందని గ్రోక్ పేర్కొంది. 2024-25లో సగటున 5-6 శాతానికి పరిమితమైందని తెలిపింది. 2025 మార్చిలో రూ.5,401 కోట్లు వసూలు కాగా, 2024 మార్చితో పోలిస్తే (రూ.5,399 కోట్లు) వృద్ధిరేటు 0 శాతంగా నమోదైంది. కేసీఆర్ పాలనలో జీఎస్టీ వసూళ్ల వృద్ధిలో దేశంలో తెలంగాణ టాప్-5లో ఉండేదని, కాంగ్రెస్ హయాంలో 14వ స్థానానికి పడిపోయిందని తెలిపింది.

తగ్గుతున్న ప్రజల కొనుగోలు శక్తి

కాంగ్రెస్ హయాంలో ఆర్థిక వృద్ధి మందగించడం ప్రజల కొనుగోలు శక్తి తగ్గడానికి ఒక సూచిక అని గ్రోక్ హెచ్చరించింది. ఇటీవల రవాణా శాఖ ఆదాయం తగ్గడంపై ఏఐ చాట్‌బాట్ స్పందించింది. రవాణా శాఖ ఆదాయం తగ్గడం ఒక ఆందోళనకర అంశంగా పేరొన్నది. 'ఎందుకంటే ఇది రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యానికి ఒక ముఖ్యమైన సూచిక. రవాణా శాఖ ఆదాయం వాహన రిజిస్ట్రేషన్లు, పర్మిట్లు, పన్నులు, జరిమానాల ద్వారా సమకూరుతుంది. ఇవి ప్రజల ఆర్థిక సామర్థ్యం, వాణిజ్య కార్యకలాపాల స్థాయిని ప్రతిబింబిస్తాయి. రవాణా శాఖ ఆదాయం తగ్గడం కొనుగోలు శక్తి తగ్గడాన్ని సూచిస్తుంది. ఇది వ్యాపారాలు, రియల్ ఎస్టేట్, వ్యవసాయ రంగాల్లో క్షీణతతో ముడిపడి ఉండవచ్చు' అని గ్రోక్ అభిప్రాయపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన మహాలక్ష్మి వంటి ఉచిత రవాణా సేవలు ఆర్టీసీ ఆదాయాన్ని గణనీయంగా దెబ్బతీస్తున్నాయని, రోజుకు రూ.5 కోట్ల నష్టం వస్తుందన్న అంచనాలు ఉన్నాయని తెలిపింది. ఈ పథకం అమలుకు ఏడాదికి రూ.10,000 కోట్లు అవసరమని ఆర్టీసీ అంచనా వేయగా, బడ్జెట్‌లో రూ.4,305 కోట్లే ప్రతిపాదించిందని విమర్శించింది. రియల్ ఎస్టేట్, హెూటల్ రంగాల్లో కుదేలవడంతో వాహన కొనుగోళ్లు తగ్గి, రవాణా శాఖ ఆదాయంపై ప్రతికూల ప్రభావం పడిందని అభిప్రాయపడింది.

### 16 నెలల్లో ఆర్థికం ఆగమాగం..

కేసీఆర్ హయాంలో తెలంగాణలో జీఎస్డీపీ గణనీయంగా పెరిగిందని గ్రోక్ స్పష్టంచేసింది. రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామి ఆర్థిక శక్తిగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిపిందని వెల్లడించింది. ఇదే సమయంలో 16 నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థిక సంక్షోభ సూచనలు కనిపిస్తున్నాయని గ్రోక్ హెచ్చరించింది. రెండు ప్రభుత్వాల పాలనలో తేడాను గణాంకాలతో సహా వెల్లడించింది. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ జీఎస్డీపీ 2014-15లో రూ.5.05 లక్షల కోట్ల నుంచి 2023-24 నాటికి రూ.15.01 లక్షల కోట్లకు చేరుకుందని గ్రోక్ తెలిపింది. దాదాపు 196.9% వృద్ధిని సాధించినట్టు చెప్పింది. తద్వారా దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా తెలంగాణ నిలిచినట్టు వెల్లడించింది. 2014-15 నుంచి 2022-23 వరకు సగటు వృద్ధి రేటు 12.7% ఉందని, ఇది జాతీయ సగటు 10.5% కంటే ఎకువని గ్రోక్ స్పష్టంచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ వంటి సాగునీటి పథకాలు, 24 గంటల ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా వంటి వ్యవసాయ సంబంధిత సంసరణలు, సేవల రంగంపై (ముఖ్యంగా ఐటీ) దృష్టి పెట్టడం వంటివి ఈ వృద్ధికి దోహదపడ్డాయని తెలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత, దాదాపు 16 నెలల పాలనలో (ఏప్రిల్ 2025 వరకు) జీఎస్డీపీ వృద్ధిరేటు, ఆర్థిక పురోగతి మునుపటి కంటే తగ్గినట్టు కనిపిస్తున్నదని గ్రోక్ పేర్కొంది. 2024-25లో జీఎస్డీపీ 10.12%గా ఉందని తెలిపింది. ఇది 2023-24లో బీఆర్ఎస్ హయాంలో సాధించిన 11.9% కంటే తకువని పేర్కొంది. 2024-25లో 18 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో పోలిస్తే తెలంగాణ జీఎస్డీపీ వృద్ధిలో 14వ స్థానంలో నిలిచినట్టు పేరొన్నది. గతంలో తెలంగాణ టాప్-3 రాష్ట్రాల్లో ఉండగా.. కాంగ్రెస్ పాలనలో గణనీయంగా పతనమైనట్టు తెలిపింది.

వ్యవసాయ సంబంధిత పథకాలు

కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ వంటి సాగునీటి పథకాలు గ్రామీణ రైతులకు సాగు సౌలభ్యం కల్పించాయని, 24 గంటల ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతుబీమా వంటివి రైతుల జీవన ప్రమాణాలను పెంచాయని గ్రోక్ పేరొన్నది.

స్వపరిపాలనజి

పంచాయతీలకు నిధులు నేరుగా విడుదల చేయడం, ఈ-పంచాయతీ వంటి డిజిటల్ వ్యవస్థల ద్వారా పంచాయతీల్లో పారదర్శకత, వాటి సామర్థ్యం పెరిగాయని గ్రోక్ తెలిపింది. 2023లో తెలంగాణ గ్రామ పంచాయతీలు జాతీయ స్థాయిలో 13 అవార్డులు గెలుచుకోవడం దీనికి నిదర్శనమని స్పష్టం చేసింది.

సామాజిక సంక్షేమం

దళితబంధు, ఆసరా పింఛన్లు వంటి పథకాలు గ్రామీణ పేదల ఆర్థికస్థితిని బలోపేతం చేశాయని గ్రోక్ తెలిపింది. వీటికి తోడు స్త్రీనిధి లాంటి స్వయం సహాయక బృందాల ద్వారా బీఆర్ఎస్ సర్కారు మహిళల సాధికారతకు దోహదపడిందని తెలిపింది.

# తెలంగాణ సంస్థలకు ఏపీ చైర్మన్లు!

**పోలీస్ కైంప్లెంట్స్ అథారిటీ చైర్మన్ స్వస్థలం అమలాపురం**

**పీసీబీ అప్పిలేట్ అథారిటీ చైర్మన్ స్వస్థలం రామచంద్రపురం**

**మానవ హక్కుల కమిషన్ సభ్యుడిగా ఏపీ మాజీ ఐఏఎస్**

**బాబు కనుసన్నల్లోనే రేవంత్ సర్కారు నియామకాలు?**

హైదరాబాద్, : కాంగ్రెస్ పాలనతో ఏపీ రిటైర్డ్ న్యాయమూర్తులు, బ్యూరోక్రాట్లకు తెలంగాణ రాష్ట్రం ఓ పునరావాస కేంద్రంగా మారిందా? తెలంగాణలో తెలివిగలవారే లేరన్నట్టు రాష్ట్రంలోని కీలక సంస్థల బాధ్యతలను ఏపీ మూలాలున్న వారికే కట్టబెడుతున్నారా? ఏపీకి చెందిన ఓ 'ముఖ్య' వ్యక్తి కనుసన్నల్లో వారికి తెలంగాణలో ఏదో విధంగా ఆశ్రయం కల్పిస్తున్నారా? అంటే అవుననే సమాధానమే వినిపిస్తున్నది. తెలంగాణలోని కీలక పదవులకు, ప్రభావవంతమైన సంస్థలకు ఆంధ్రప్రదేశ్ మూలాలున్న వ్యక్తులను నియమించడం ఈమధ్య పరిపాటిగా మారింది. ఏపీ మూలాలున్న ఆదిత్యనాథ్‌దాస్‌ను తెలంగాణ నీటిపారుదల శాఖ సలహాదారుగా నియమించడంపై ఇప్పటికే పెద్ద దుమారం రేగింది. త్వరలో రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) ట్రిబ్యునల్ చైర్మన్ పదవిని కూడా ఏపీకి చెందిన వ్యక్తికే కట్టబెట్టే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. తెలంగాణ ఆర్టీఐ కమిషనర్‌గా కూడా ఏపీ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు వహించిన మరో వ్యక్తిని నియమించాలన్న ఆలోచనలో ఉన్నట్టు తెలిసింది.

### పోలీస్ కైంప్లెట్స్ అథారిటీ చైర్మన్‌గా ఏపీ వ్యక్తి

ఇటీవల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా పోలీస్ కైంప్లెంట్ అథారిటీ చైర్మన్‌గా ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ శివశంకర్‌రావును నియమించింది. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలంలోని సాకుర్రు గ్రామం. వ్యవసాయ



కుటుంబానికి చెందిన ఆయన న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. వాణిజ్యశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ, కాకతీయ విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హైదరాబాద్‌లోని హైకోర్టు ఆఫ్ జ్యుడీషియేచర్ న్యాయమూర్తిగా నియమితులయ్యారు. డాక్టర్ శివశంకర్‌రావును కాకుండా రాష్ట్ర, జిల్లా పోలీస్ కైంప్లెంట్ అథారిటీ చైర్మన్‌గా నియమించేందుకు తెలంగాణ మూలాలున్న రిటైర్డ్ జడ్జి ఎవరూ లేరా? అనే ప్రశ్న గట్టిగా వినిపిస్తున్నది.

### పీసీబీ అప్పిలేట్ అథారిటీ చైర్మన్‌గానూ..

రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అప్పిలేట్ అథారిటీ చైర్మన్‌గా ఏపీకి చెందిన జస్టిస్ సాంబశివరావును నియమించారు. తూర్పు గోదావరి జిల్లాలోని రామచంద్రపురానికి చెందిన ఆయన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా సేవలందించినప్పటికీ ఏపీ మూలాలు ఉండటం వివాదాస్పదంగా మారింది. తెలంగాణలో రిటైర్డ్ జడ్జీలు చాలా మందిఉన్నందున వారిలో ఒకరిని పీసీబీ అప్పిలేట్ అథారిటీ చైర్మన్‌గా నియమిస్తే బాగుండేదని మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు. కాగా, ఈ అథారిటీలో మరో ఇద్దరు సభ్యులను నియమించాల్సి ఉండగా.. ఓ సభ్యుడి విషయంలో వివాదం తలెత్తి, దాదాపు నెల రోజుల నుంచి ప్రతిష్టంభన కొనసాగుతున్నది. దీంతో పీసీబీ అప్పిలేట్ అథారిటీ నియామక ఉత్తర్వులు నిలిచిపోయాయి.

### మానవ సమస్యలపై స్పందించేవారే లేరా?

తెలంగాణలో మానవీయ దృక్పథం ఉన్నవారు, ప్రజా సమస్యలను పరిష్కరించేవారే లేరన్నట్టు ఇటీవల రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సభ్యుడి నియామకం జరిగింది. ఆ పదవిలో ఆంధ్రా మూలాలున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ బీ కిశోర్‌ను నియమించారు. ఎమ్మెస్సీ అగ్రికల్చర్, ఎల్‌ఎల్‌బీ చేసిన ఆయన ఐఏఎస్‌గా పలు విభాగాలతోపాటు టీటీడీలో ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఏపీకి సేవలందించారు. సాధారణంగా మానవ హక్కుల కమిషన్ సభ్యుడి పోస్టును సామాజిక కార్యకర్తలకు ఇస్తారు. బ్యూరోక్రాట్లకు ఇవ్వడం చాలా అరుదు. కానీ, తెలంగాణలో మానవ హక్కులు, సమస్యలపై స్థానికులెవరికీ అవగాహన లేదన్నట్టు డాక్టర్ కిశోర్‌ను నియమించడం వివాదాస్పదంగా మారింది.

# సేవ్ శ్రీరాంనగర్ కాలనీ...

జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్ కు కంప్లైంట్ చేసిన ఎబిసి బ్లాక్ అసోసియేషన్ సభ్యులు..







శేరిలింగంపల్లి: : శ్రీరాంనగర్ కాలనీ "జె ఏ సి" ఆధ్వర్యంలో ఏ బి సి బ్లాక్ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు స్వచ్ఛందంగా కలిసి శేరిలింగంపల్లి మున్సిపల్ జోనల్ కమీషనర్,( జెడ్ సి ) మరియు డిప్యూటీ కమీషనర్ (డి సి) వారిని కలిసి శ్రీరాంనగర్ కాలనీలో వున్నా సమస్యలగురించి,హాస్టల్స్, కో లివింగ్, ఓయో రూమ్స్, మరియు ఫుట్ పాత్, రోడ్డులు ఆక్రమించి పెట్టిన చిరు వ్యాపారాలు, హొటల్స్, టిఫిన్ సెంటర్, వారిని తొలగించి వాహనదారులకు, కాలనీ వాసులకు, అంబులెన్సులు, స్కూల్ బస్లకు, ట్యాంకర్స్ లకు, రాకపోకలకు ఇబ్బంది లేకుండా వాటిని తొలగించాలని,ఏ, బి, సి,బ్లాక్ అసోసియేషన్ సభ్యులు, కాలినీ వాసులు పెద్దఎత్తున వచ్చి, నినాదాలు ఇచ్చి " సేవ్ శ్రీరామ్నగర్ "అని కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, వారుఎంక్వయిరీ చేసి తక్షణమే చర్యలు తీసుకుంటాము అని హామీ ఇవ్వడం జరిగినది.

## హెూంగార్డుల కు ఉద్యోగ భద్రత కల్పించాలని

# బండి సంజయ్ కి వినతి పత్రం...



, శేరిలింగంపల్లి: కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కి దేశంలో పనిచేస్తున్న హెూంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా చట్ట సవరణ చేయాలని రాష్ట్రంలో నిలిపివేసిన కారుణ్య నియామకాలను అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు సిఫార్సు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హెూంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల అశోక్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, ప్రకాష్, కమిటీ సభ్యులు కిరణ్, పవన్ మరణించిన హెూంగార్డ్ కుటుంబ సభ్యులు నాగరాజు ,పాషా, ఇతరులు పాల్గొన్నారు

## హాఫీజ్పేట్. సర్వే నెంబర్ 79. 39

## ఎకరాలు ప్రభుత్వ భూమి సిపిఐ నారాయణ



శేరిలింగంపల్లి ప్రభుత్వ భూమి అన్యాకాంతం . అధికారులు నిర్లక్ష్య వైఖరి... బట్టబయలు చేసిన హైడ్రా.. వందల కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి. ప్రవేట్ వ్యక్తులకు ధారా దత్తం చేసిన అధికారులను. వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి. ప్రభుత్వ భూమి ఉంటే ప్రభుత్వంతో ఉండాలి లేదంటే ప్రజలకు దక్కాలి. అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కూల్చివేతలను.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి సిపిఐ రామకృష్ణ. జిల్లా సమితిసభ్యులు చందు యాదవ్. ఏఐటిసయుసి మండల అధ్యక్షులు తుపాకుల రాములు. ఎస్ కొండలయ్య జెట్టి శ్రీనివాస్ బి నారాయణ. రఘు. తదితరులు పాల్గొన్నారు

# వాణిజ్య చర్చలు భేష్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: ఇరు దేశాలకు లాభదాయకంగా ఉండే వాణిజ్య ఒప్పందం దిశగా భారత్, అమెరికా అధికారుల మధ్య జరుగుతున్న చర్చలు చెప్పుకోదగ్గ ప్రగతి సాధించడాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా ఉపాధ్యక్షుడు స్వాగతించారు. సోమవారం వారిద్దరూ ప్రధాని నివాసంలో ఇరు దేశాల అధికారులతో కలిసి రక్షణ, ఇంధనం, వ్యూహాత్మక సాంకేతిక పరిజ్ఞానంలో మరింత సహకారం గురించి విస్తృతంగా చర్చలు జరిపారు. చర్చల అనంతరం మోదీ వాన్స్ కుటుంబానికి విందు ఇచ్చారు. తెలుగింటి అల్లుడైన జేడీ వాన్స్ తన భార్య ఉషా చిలుకూరి, ముగ్గురు పిల్లలతో విందుకు హాజరయ్యారు. చర్చల సందర్భంగా మోదీ అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ ఈ ఏడాదే ట్రంప్ భారతదేశ పర్యటనకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ, వాన్స్ అనేక జాతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. రష్యా-ఉక్రెయిన్ సమస్యను ఇరు దేశాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్న అభిప్రాయాన్ని మోదీ, వాన్స్‌లు వ్యక్తం చేశారు. ట్రంప్ తలపెట్టిన మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ లాంటిదే తాను తలపెట్టిన వికసిత భారత్ అని మోదీ గుర్తు చేశారు. తన కుటుంబం పట్ల మోదీ కనబరచిన ఆదరాభిమానాలకు వాన్స్ సంతోషం వ్యక్తం చేశారు. భారత ప్రజలతో స్నేహం, సహకారం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇరు దేశాలకూ లాభదాయకంగా ఉండే సహకారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ ప్రకటించారు. వాన్స్ తన కుటుంబం, అధికారులతో కలిసి ఎయిర్‌ఫోర్స్ 2 విమానంలో ఉదయం 9.50 గంటలకు ఢిల్లీలో దిగారు. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వారికి స్వాగతం పలికారు. ఆయనతోపాటే వచ్చిన కుమారులు ఎవాన్(8), వివేక్(5), కుమార్తె మిరాబెల్(4) ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అబ్బాయిలు కుర్తా పైజామా వేసుకోగా, కుమార్తె నీలాకుపచ్చ అనార్కలీ డ్రెస్‌లో మెరిసింది. రాగానే వాన్స్ కుటుంబం యమున ఒడ్డున ఉన్న అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించింది. ఆలయం తన పిల్లలకు బాగా నచ్చిందని వాన్స్ చెప్పారు. వాన్స్ కుటుంబం జన్‌పథ్ లోని సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రియల్ ఎంపోరియంను సందర్శించారు. కాగితం గుజ్జు బొమ్మలు, తేనె, టీ పొడులు కొన్నారు. అనంతరం వాన్స్, భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరు దేశాల అధికారులు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో ఉండాల్సిన అంశాలపై చర్చించారు. వాన్స్ కుటుంబం సాయంత్రం రాగానే మోదీ తన ఇంటిని, తోటను పిల్లలకు తిప్పి చూపించారు. వాన్స్ పిల్లలు ఆసక్తిగా అనేక ప్రశ్నలు వేస్తూ మోదీతో మాట్లాడారు. ఆయన ఓపికగా వారికి సమాధానం ఇచ్చారు. మోదీ ఇచ్చిన నెమలి ఈకలను పిల్లలు సంతోషంగా తీసుకున్నారు. ఢిల్లీలోని ఐటీసీ మౌర్య షెరిటన్ హెూటల్‌లో బస చేస్తున్న వాన్స్ కుటుంబం రాత్రి ప్రత్యేక విమానంలో జైపూర్ పర్యటనకు వెళ్లింది. అంబర్ ఫోర్ట్‌ను సందర్శిస్తారు. పర్యటనలో భాగంగా వాన్స్ 23న ఆగ్రాను సందర్శించనున్నారు. తిరిగి జైపూర్ వచ్చి అక్కడి నుంచి నేరుగా అమెరికా వెళతారు. అమెరికా ఉపాధ్యక్షుడి రాకతో ఢిల్లీలో భద్రతను భారీ ఎత్తున పెంచారు. అమెరికా ఉపాధ్యక్షుడిగా వాన్స్‌కు ఇదే తొలి భారత పర్యటన. ఆయనకు ముందు జో బైడెన్ ఉపాధ్యక్ష హెూదాలో 2013లో భారత్‌లో పర్యటించారు. కాగా, క్యాథలిక్ క్రైస్తవుడైన జేడీ వాన్స్ ఆదివారం వాటికన్ సిటీలో అనారోగ్యంగా ఉన్న పోప్ ఫ్రాన్సిసను కలిశారు. ఆయన ఢిల్లీకి వచ్చేలోపు పోప్ మరణవార్త వెలువడింది. దాంతో వాన్స్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

# బండి రమేష్,మాధవరం కృష్ణారావు పై ధ్వజమెత్తారు.




శేరిలింగంపల్లి పది సంవత్సరాలు అధికార పార్టీ శాసన సభ్యుడిగా పని చేసిన మాధవరం కృష్ణారావు నిన్నటిదాకా నాలాలు, పూడికతీత అంటూ నియోజవర్గంలో చేసిన రాజకీయాలు చెల్లుబాటు కాకపోవటంతో ఇప్పుడు కొత్తగా ఓటికుండ రాజకీయాలు మొదలుపెట్టాడని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ హయంలో హైదరాబాద్ నగరానికి నీళ్ళ కరువు వచ్చిందని మళ్లీ ఖాళీ బిందెలతో క్యూలో నిల్చోవలసి వస్తుందని మొసలి కన్నీరు కార్చడం మొదలు పెట్టాడని విమర్శించారు. అసలు హైదరాబాద్ కు తాగునీటి సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని మంజీరా నీరు, కృష్ణ నది నీటిని ఫేస్ 1, ఫేస్ టు, ఫేస్ త్రి ద్వారా, ప్రస్తుతం మనం తాగుతున్న గోదావరి నీళ్లు కాంగ్రెస్ హయాంలోనే పైప్ లైన్ ద్వారా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి హైదరాబాద్ కు తరలించి నగర ప్రజల దాహార్తిని తీర్చింది అన్నారు. నగర ప్రజలను తగు నీటి కోసం ఇబ్బందులు పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు చూడలేదని రమేష్ పేర్కొన్నారు.కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలకు తాగునీటిని అందించలేదంటూ ఎమ్మెల్యే కృష్ణారావు ఆరోపించడానికి కాంగ్రెస్ నాయకులు ఏ మరియు బి బ్లాక్ అద్యక్షులు నాగిరెడ్డి ,తూము వేణు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి ఖండిస్తూ సోమవారం బాలనగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా కృష్ణారావు శవ రాజకీయాలు చేసిన తరహాలో నీటి విషయంలో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు .మోటార్లు సీజ్ చేస్తున్నారని అధికారులను తప్పు తప్పు పట్టడంపై వారు స్పందించారు .ఎవరికి వారే మోటార్లు పెట్టి నీరు లాగేసుకుంటే చివరి కాలనీలకు ప్రజలకు అపార్ట్మెంట్లో పైనున్న వారికి నీళ్లు ఎలా వస్తాయని అనుకుంటున్నారని వారు ప్రశ్నించారు. కొద్ది మ%శీ%దే నీరు మొత్తం లాగేసుకుంటే మిగిలిన వారి పరిస్థితి ఏంటని వారు ధ్వజమెత్తారు ఏ ప్రభుత్వమైనా ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుకుంటుందని ఎవరిని ఇబ్బంది పెట్టాలని చూడదన్నారు.గత టిఆర్ఎస్ హయాంలో 10 ఏళ్లలో నియోజకవర్గంలో ఉన్న చెరువులన్నింటిని కృష్ణారావు, అతని అనుచరులు కబ్జాలు చేసి నీటి వనరులను ధ్వంసం చేశారని వారు విమర్శించారు.కృష్ణారావు అతని అనుచరులు కబ్జా చేసిన చెరువుల్లో సున్నం చెరువు బోయిన చెరువు మైసమ్మ చెరువు నల్లచెరువులు ఉన్నాయన్నారు. చెరువులో నాళాలు చెరువు శిఖరం ప్రాంతాలు కబ్జా చేసి అమ్ముకుని సొమ్ము చేసుకున్న సంస్కృతి టీఆర్ఎస్ దే అని వారు విమర్శించారు. కూకట్పల్లి నియోజకవర్గంలో నీటి వనరులను లేకుండా చేసిన చరిత్ర కృష్ణారావుది ఇలా చెరువులు మాయం కావడంతోనే నువ్వు గర్భ జలాలు అడుగంటి ప్రస్తుత%శీ% నీటి కొరత ఏర్పడిందన్నారు.మరోవైపు అక్రమ కట్టడాల విషయంలోనూ కృష్ణారావు అడ్డుపడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.అధికారులు చట్టాన్ని అమలు చేస్తారని అయితే అనుమతులు గురించి అక్రమ కట్టడాలు అతను ఎలా సమర్థిస్తాడని ప్రశ్నించారు. అసలు టిఆర్ఎస్ హయాంలోనే లెక్కకు మిక్కిలి అక్రమ కట్టడాలు పుట్టుకొచ్చాయని వాటికి తాగునీరు డ్రైనేజీ విద్యుత్ సరఫరా చేయడమే ఇప్పుడు తలకు మించిన భారంగా తమకు తయారైందన్నారు. అన్నారు చట్టాన్ని దాటి చేసే ఏ పని అయినా తాము సహించబోమని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.ఇప్పటికైనా కృష్ణారావు ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని వారు సూచించారు.

# హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఆధునిక

# పూణే గ్యాస్ సంస్థ ఐదవ కేంద్రం ప్రారంభం..



శేరిలింగంపల్లి: హైదరాబాద్ నగరంలో ది కేఫ్ నీలోఫర్ యొక్క దార్శనిక అధ్యక్షులు ఎ బాబు రావు ప్రారంభించిన ఈ కొత్త కేంద్రం, వాణిజ్య వినియోగదారులకు పొదుపు, భద్రత, స్థిరత్వానికి భరోసా ఇచ్చేలా స్మార్ట్ గ్యాస్ ఆవిష్కరణలను అందించనుందనీ తెలిపారు. భారతదేశంలో వాణిజ్య, పారిశ్రామిక గ్యాస్ వ్యవస్థలు, పరిష్కారమార్గాలను అందించటంలో పేరుగడించిన పూణే గ్యాస్, తెలంగాణలో మొట్టమొదటి అంకితమైన వాణిజ్య, పారిశ్రామిక, సహజ వాయువు వ్యవస్థలతో పరిష్కార మార్గాలను అందించే పూణే గ్యాస్ అనుభవ కేంద్రాన్ని హైదరాబాద్లో ప్రారంభించినట్లు ప్రకటించడానికి గర్వపడుతోందనీ పేర్కొన్నారు. భారతదేశంలో అతిపెద్ద టీ కేఫ్, ఆతిథ్యరంగంలో ఖ్యాతిగడించిన సంస్థ కేఫ్ నీలోఫర్ చైర్మన్ ఎ బాబు రావు సమక్షంలో సోమవారం రోజు ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో పూణే గ్యాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జెసల్ సంపత్, డైరెక్టర్ ఆఫ్ సేల్స్ భవెన్ ఉదేశి, ఇగ్నైట్ ఎల్ పి జీ మరియు ఫ్రాంచైజ్ ఓనర్ పూణే గ్యాస్ ఎక్స్పీరియన్స్ సెంటర్ సి ఈ ఓ వినయ్ ప్రకాష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూణే గ్యాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జెసల్ సంపత్ మాట్లాడుతూ పూణే గ్యాస్ ఎల్లప్పుడూ ఇంధనాల అన్వేషణల ద్వారా వాణిజ్యాలను మార్చటంలో విశ్వసనీయతను కలిగి ఉందని, తమ ఎక్సపీరియెన్స్ సెంటర్ల ద్వారా మేథో అంతరాన్ని తగ్గించి ప్రతి వాణిజ్య సంస్థ తమ సంస్థ సేవలను సులువుగా పొందే వెసలుబాటు కల్పిస్తున్నామని తెలిపారు. ఇంధన ఖర్చులు పెరగటం, స్థిరత్వ ఆదేశాలు కఠినంగా మారుతుండటం వల్ల పరిశ్రమలు స్మార్ట్, క్లీనర్ ప్రత్యామ్నాయాల వైపు వెళ్లడం చాలా ముఖ్యమని, తమ సంస్థ ఆ ప్రత్యామాయ మార్గాలనే అందిస్తోందని అన్నారు. ఇంతటి విశేషాలు కలిగిన తొలి సెంటర్ ను తెలంగాణాలో ప్రారంభించడం తమకెంతో గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. మినర్వా కాఫీ షాప్, బ్రాడ్వేఫుడ్ స్టోర్స్ వంటి మేటి సంస్థలు పూణే గ్యాస్ సిస్టమ్స్ సేవల ద్వారా లబ్ధిపొందుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఈ ఎక్సపీరియెన్స్ సెంటర్ చిన్నపాటి క్లౌడ్ కిచెన్ల నుండి భారీస్థాయీ ఉత్పత్తిదారుల వరకూ ప్రతి వాణిజ్యానికి లాభాన్ని స్థిరత్వాన్ని అందించగలిగే ఇంధన సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించడానికి దోహదపడుతుందన్నారు.

# లగచర్ల ఘటనపై సంచలన విషయాలు బైట పెట్టిన ఎన్ హెచ్ ఆర్ సి రిపోర్ట్

హైదరాబాద్: లగచర్ల రైతులను కొట్టి, శారీరకంగా హింసించారని నిర్ధారించిన జాతీయ మానవ హక్కుల కమిషన్ ( ఎన్ హెచ్ ఆర్ సి ) దర్యాప్తు బృందం 2024 నవంబర్‌లో ఫార్మా సిటీ కోసం భూసేకరణపై ప్రజా విచారణ కోసం వికారాబాద్ జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారులు వచ్చినప్పుడు నిరసన తెలిపినందుకు.. అధికారులపై దాడి చేశారని కేసు నమోదు చేసి పరిగి పోలీస్ స్టేషన్‌లో లగచర్ల నివాసితులలో కొంతమంది రైతులను పోలీసులు అరెస్టు చేసి, శారీరకంగా హింసించారని వెల్లడించిన జాతీయ మానవ హక్కుల కమిషన్ ( ఎన్ హెచ్ ఆర్ సి ) దర్యాప్తు బృందం నిరసన జరిగినప్పుడు సంఘటన స్థలంలో లేని అనేక మంది వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసినట్లు, మరియు ఇంట్లో ఉన్న మహిళలను పోలీసులు వేధింపులకు గురిచేసినట్టు దర్యాప్తులో వెల్లడి రాత్రిపూట అరెస్టు చేయబడిన గ్రామస్థులను పరిగి పోలీస్ స్టేషన్లో కొట్టి, హింసించి.. మేజిస్ట్రేట్ ముందు హింస గురించి చెప్పొద్దని బెదిరించారని రిపోర్ట్ రాజకీయ కక్షతో ప్రతిపక్ష బీఆర్ఎస్ మరియు బీజేపీ కార్యకర్తలను కూడా లక్ష్యంగా చేసుకుని ఘటనతో సంబంధం లేకపోయినా పోలీసులు వారిని అరెస్ట్ చేసి హింసించారని కూడా



4/21/25, 10:24 AM Case Details

National Human Rights Commission

| Diary No | 131273/CR/2024 | Case / File No | 963/36/12/2024-WC |
|---|---|---|---|
| Victim Name | JARUPLA DEVI BAI W/O JARUPULA HEERYA NAYAK AND OTHERS | Registration Date | 19/11/2024 |

Action List (Click on Action given in blue color to view details)

| Action No. | Action | Authority | Action Date |
|---|---|---|---|
| 3 | Additional Information Called for | To:- THE CHIEF SECRETARY GOVERNMENT OF TELANGANA BURGULA RAMA KRISHNA RAO BHAVAN. 9TH FLOOR, ADARSH NAGAR TELANGANA TELANGANA 500063 Email- cs@telangana.gov.in<br>THE DIRECTOR GENERAL OF POLICE HYDERABAD TELANGANA Email- dgp@tspolice.gov.in | 17/04/2025 |
| 2 | Sent to DG(I), NHRC | To:- DG(I), NHRC National Human Rights Commission, New Delhi DELHI DELHI Email- dg-nhrc@nic.in | 19/11/2024 |
| 1 | Notice Issued | To:- THE CHIEF SECRETARY GOVERNMENT OF TELANGANA BURGULA RAMA KRISHNA RAO BHAVAN. 9TH FLOOR, ADARSH NAGAR TELANGANA TELANGANA 500063 Email- cs@telangana.gov.in<br>THE DIRECTOR GENERAL OF POLICE HYDERABAD TELANGANA Email- dgp@tspolice.gov.in | 19/11/2024 |

Expand All Action List

Action

Action : Additional Information Called for(Action No 3)

about:blank 1/7

పేర్కొన్న కమిషన్, ఒక్క కాంగ్రెస్ మద్దతుదారుడిపైన కూడా కేసు నమోదు చేయలేదని అరెస్టులు కూడా జరగలేదని అని నివేదికలో వెల్లడి ఘటనతో సంబంధం లేకపోయినా మైనర్లు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులపై కూడా కేసులు నమోదు చేశారని రిపోర్టులో వెల్లడించిన ఎన్ హెచ్ ఆర్ సి దర్యాప్తు బృందం

# తెలంగాణకు రండి.. ప్రపంచానికి విస్తరించండి

మీ పెట్టుబడులకు మా రాష్ట్రాన్ని గమ్యస్థానంగా ఎంచుకోండి

మాది సులభతర పారిశ్రామిక విధానం

సర్క్యులర్ ఎకానమీ కేంద్రంగా 'ఫ్యూచర్ సిటీ'

మారుబెనీ సంస్థతో కలిసి పారిశ్రామిక పార్కు

అంతర్జాతీయ ఎగుమతుల కోసం 'డ్రై పోర్ట్'ను ఏర్పాటు చేస్తున్నాం

జపాన్ పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి

ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో-2025లో సమావేశం

తొలిసారిగా తెలంగాణ పెవిలియన్ ఏర్పాటు



హైదరాబాద్, : "హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారుచేయండి.. భారత మార్కెట్‌తోపాటు ప్రపంచ దేశాలకు ఎగుమతులు చేసుకోండి.. తెలంగాణను మీ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎంచుకోండి.." అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జపాన్ కంపెనీలను సాదరంగా ఆహ్వానించారు. సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన పాలన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు వంటివి తెలంగాణలో పెట్టుబడులకు ఆకర్షణగా నిలుస్తున్నాయని వివరించారు. జపాన్ పర్యటనలో ఉన్న సీఎం బృందం సోమవారం కిటాక్యూషు నుంచి ఒసాకా నగరానికి చేరుకుంది. అక్కడ జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఒసాకా ఎక్స్‌పో-2025లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జపాన్ పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో 30వేల ఎకరాల్లో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణం జరుగుతోందని.. ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని వారికి సీఎం వివరించారు. అక్కడ జపాన్‌కు చెందిన మారుబెనీ కార్పొరేషన్‌తో కలిసి ఒక పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయబోతున్నట్టు వెల్లడించారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల పొడవైన రీజనల్ రింగ్ రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్), రేడియల్ రోడ్లు, ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్‌ఆర్) మధ్య ఉన్న ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని వివరించారు. అంతర్జాతీయ ఎగుమతుల కోసం సమీప ఓడరేవుతో అనుసంధానిస్తూ డ్రై పోర్ట్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేయనున్నట్టు వివరించారు. ఇక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. తెలంగాణ ఇప్పటికే ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందని చెప్పారు. ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల్లో పెట్టుబడులకు అనువైన వాతావరణం రాష్ట్రంలో ఉందని వివరించారు.

### భారత్ నుంచి తొలిసారిగా పెవిలియన్..

తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించేందుకు ఒసాకా ఎక్స్‌పో-2025లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పెవిలియన్‌ను ఏర్పాటుచేసింది. 150కిపైగా దేశాలు పాల్గొంటున్న ఈ ఎక్స్‌పోలో భారత్ నుంచి ఒక రాష్ట్రం పెవిలియన్ ప్రారంభించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలసి దీనిని ప్రారంభించారు. ఈ పెవిలియన్‌లో తెలంగాణలోని వైవిధ్యమైన సంస్కృతి, పారిశ్రామిక అనుకూల వాతావరణం, సాంప్రదాయ కళలు, పర్యాటక ఆకర్షణలను ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే సందర్శకులకు వివరించేలా.. రాష్ట్ర సాంకేతిక పురోగతి, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక సంపదను ప్రతిబింబించేలా ప్రదర్శనలను ఏర్పాటు చేశారు.

## విఐపి సిఫార్సు లేఖలు, ఉన్నతాధికారుల
# డిఓ లెటర్ లపై సరైన చర్యలు తీసుకోవాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : విఐపి సిఫార్సు లేఖలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్ లపై సరైన విధమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో పెండింగ్‌లో ఉన్న విఐపి సిఫార్సులు మరియు విజ్ఞతలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్ లు, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విఐపి సిఫార్సు లేఖలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్లు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో పర్యటించి ఇచ్చిన హామీలు, మంత్రి నారా లోకేష్ పాదయాత్ర హామీలు, తదితర వాటికి సంబంధించి సామరస్యంగా, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, అందుకు సంబంధించిన ఎప్పటికప్పుడు అప్డేట్ లను తెలియజేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ఆయా లేఖలకు సంబంధించి ప్రణాళిక ప్రకారం లోతుగా పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఉన్నతాధికారులకు పంపించాల్సినవి వెంటనే పంపించాలన్నారు. ఇందులో ఏమైనా సున్నితమైన సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని, సమస్యల పరిష్కారంలో నిబంధనలు పాటించాలన్నారు. ఆయా లేఖలు, సమస్యలకు సంబంధించి ఈ ఫైల్ నెంబర్లను ఇవ్వాలన్నారు. జిల్లా అధికారులు పారదర్శకత, వృత్తి నైపుణ్యంతో పని చేయాలన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చిందని, దీనికి సంబంధించి ముందుకు తీసుకుని వెళ్లేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిఈఓని ఆదేశించారు. నియోజకవర్గ వారిగా డెవలప్మెంట్ ప్లాన్ ని తయారు చేయాలన్నారు. వేసవి నేపథ్యంలో చలివేంద్రాలను అవసరమైన చోట ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, శాశ్వత ఆర్ఓ వాటర్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ అశోక్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, డిఈఓ ప్రసాద్ బాబు, డిటిసి వీర్రాజు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డ్వామా పిడి సలిం భాష, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, డిసిఓ అరుణకుమారి, హౌసింగ్ పిడి శైలజ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, మైన్స్ డిడి వెంకటేశ్వరరావు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియజుద్దీన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తోపు చేసిన
# నిర్వాకానికి మేము ఇబ్బందులు పడుతున్నాం

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో రైతుల ఆవేదన

ఎయిర్ పోర్ట్ నిర్మిస్తే విలువైన భూములు కోల్పోతామన్న రైతులు

రైతుల సమస్యలను కలెక్టర్ తో కలిసి ఓపికగా విన్న సునీత


ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే సునీత హామీ



రాప్తాడు : మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి చేసిన నిర్వాకానికి తాము బ్యాంకు రుణాలు రెన్యూవల్ చేసుకోలేక ఇబ్బంది పడుతున్నామని పలువురు రైతులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే పరిటాల సునీత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. రాప్తాడు మండల పరిధిలోని ప్రసన్నాయనపల్లి గ్రామం వద్దనున్న ఆర్.జె.సి కల్యాణ మండపంలో రాప్తాడు నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పాల్గొని ప్రజల నుంచి 407 అర్జీలను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా తలుపూరు దగ్గర ఎయిర్ పోర్టు నిర్మిస్తే విలువైన భూములు కోల్పోతామని రైతులు కలెక్టర్ ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకువచ్చారు. అయితే వీటిపై అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత నిర్ణయం ఉంటుందని ఇప్పటికైతే ప్రభుత్వం అలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. వంకపోరంబోకులో నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు ఇవ్వమని అనంతపురం శివారు కాలనీ వాసులు విన్నవించారు. హంద్రీ నీవా కాలువ లైనింగ్ వద్దని ఆత్మకూరు మండలం సిద్దరాంపురం రైతులు విన్నవించగా... తోపుదుర్తి రిజర్వాయర్ నిర్మిస్తామని భూసేకరణ పేరుతో 150మంది రైతులనుంచి సుమారు 720ఎకరాల భూముల్ని ఆన్ లైన్ లో హెూల్డ్ లో ఉంచారని.. ఈ పొలాలపై గతంలో రుణాలు పొందామని... రెన్యూవల్ కి వెళితే బ్యాంకు అధికారులు నిరాకరిస్తున్నారు. పొలాలు ఆన్ లైన్ లో కనిపించక రెన్యూవల్ చేసుకోలేక ఇబ్బందిపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అ భూముల్ని హెూల్డ్ లో నుంచి తీసివేయాలని రైతుల కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. మూడు మండలాలలో విద్యుత్ ట్రాన్స్ఫర్మర్స్ ఇస్తున్నారు. మెటీరియల్ కండక్టర్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడులో ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించినందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు భూ సమస్యలు, నీటి సమస్యలు, పింఛన్ కావాలని, ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డులు, ఇండ్లు కావాలని, ఇలా పలు రకాల సమస్యలతో అర్జీదారులు వచ్చారని, వాటిని జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అలాగే మిగిలిన సమస్యలను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని%ం% కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ వచ్చిన ప్రతి అర్జీదారులతో ఓపికతో సావధానంగా వినడం జరిగిందని, అలాగే అనంతపురం జిల్లాలో మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా అభినందించదగ్గ విషయమని తెలిపారు. జిల్లా కేంద్రానికి గ్రామాలలో, మారుమూల పల్లెల ప్రాంతాల నిరుపేద ప్రజలకు వారి సమస్యలను తెలియజేయుటకు వ్యయప్రయాసలు పడి వస్తున్నారనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఏ మండలాల పరిధిలో ఉన్న సమస్యలను ఆ మండలాలలో తెలియజేసే విధంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తద్వారా పేద ప్రజలు వారి సమస్యలను తెలియజేసేందుకు మంచి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అలాగే రెవెన్యూ మరియు ఇతర శాఖల సంబంధించిన పలు రకాల సమస్యలను ఈ నియోజకవర్గ ప్రజలు జిల్లా కలెక్టర్ తెలియజేయడం జరిగిందని, వారు ఈ సమస్యలను ప్రభుత్వం, జిల్లా అధికారులతో చర్చించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

## అసంబద్ధమైన ఆరోపణలు
# చేయడం ఎంతవరకు సమంజసం

మీడియా సమావేశంలో గాస్పల్ చర్చ్ సొసైటీ సభ్యులు



అనంతపురర్ : అసంబద్ధమైన ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని, మా మీద ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని మీడియా సమావేశంలో గాస్పల్ చర్చి సొసైటీ సభ్యులు ప్రొఫెసర్ పిలిప్, విజయ్ కుమార్, సంపత్ కుమార్, ఎలమందయ్య, డేవిడ్ రాజు ఖండించారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గాస్పల్ అసెంబ్లీ 2017 సంవత్సరంలో ఏడు మంది సభ్యులతో ఆంధ్రప్రదేశ్ సొసైటీ చట్టం ప్రకారం రిజిస్టర్ అయిందన్నారు. ఆరోజు నుంచి వరప్రసాద్ రెడ్డి సెక్రెటరీగా ఉన్నారని అన్నింటికీ ఆయన సంతకాలు ఉన్నాయని, ఇప్పుడు మా మీద అనవసరమైన ఆరోపణలు చేస్తూ మేము అక్రమాలకు పాల్పడ్డామని, మీడియా సమావేశంలో వెల్లడించారని, ఆధారాలతో సహా నిరూపించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సొసైటీ లెక్కలు ప్రతి సంవతసరము ఆడిట్ చేయబడు తున్నాయని, వాస్తవానికి డబ్బులు దుర్వినియోగం చేసింది వారేనన్నారు. చర్చి సెంటినరీ వేడుకల కొరకు ఆదినారాయణ ఐదు లక్షలు ఖర్చుపెట్టి లెక్కలు సరిగా ఇవ్వలేదని, అలాగే ఇతరుల వద్ద డబ్బులు వసూలు చేశారన్నారు. బ్యాంకు ద్వారా లావాదేవీలు జరుపుకుండా నగదు తీసుకున్నారని, వీరు నాలుగు నెలలుగా చర్చిలో డబ్బులు తీసుకుంటున్నారని కాని వాటి లెక్కలు ఇంతవరకు చూపించలేదన్నారు. దేవవరము స్త్రీల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని జోసెఫ్ ఆయనను బహిష్కరించారని, ధర్మవరం చర్చి నుండి తరిమేస్తే వెంకటరాముడు ఇక్కడికి వచ్చి ఈ చర్చిలో కూడా పోట్లాటలు పెడుతున్నారని పేర్కొన్నారు. ఆసాపు డబ్బులు తీసుకొని లెక్కలు చెప్పలేదన్నారు. లక్ష రూపాయలకు వరప్రసాద్ రెడ్డి అరోరాకు చెక్కు ఇచ్చారని అది ఎందుకు ఇచ్చారో దాని లెక్క శారము ఇంతవరకు తెలపలేదని అన్నారు. కోర్ట్ రోడ్ లో ఉన్న ఆంధ్ర బ్యాంకు ద్వారా లావాదేవీలు వరప్రసాద్ రెడ్డి జరిపారని, 2018 వరకు కూడా ఆయన చెక్కులు ఇచ్చారని, వాటి లెక్కలు చెప్పాలన్నారు. అలాగే మోహన్ రావు, పురుషోత్తం సంఘ రాబడి వసూలులో బ్యాంకుకు జమ చేయలేదని 15 లక్షల పైన లెక్కలు తెలుపనందున సంఘం వారు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయడం జరిగిందన్నారు. అయితే వరప్రసాద్ రెడ్డి మొదట తప్పు అని చెప్పి, ఇప్పుడు లెక్కలు సరిపోయిందని ఎలా చెప్పారో తెలపాలన్నారు. ఆ డబ్బులు తీసుకున్న వారికి వరప్రసాద్ రెడ్డికి ఏమైనా లావాదేవీలు ఉన్నాయా అని పేర్కొన్నారు. మేము అనేక అక్రమాలకు పాల్పడ్డామని వరప్రసాద్ రెడ్డి ఆరోపిస్తున్నారని అక్రమాలు తెలిపితే వాటికి సమాధానం ఇస్తామని, వారు చెప్పిన విషయాలకు ఆధారాలు చూపించాలని లేకుంటే పరువు నష్టం దావా వేస్తామన్నారు. 50 సంవత్సరాల నుండి బైబిల్ బోధిస్తున్న వరప్రసాద్ రెడ్డి ఈర్ష్యా, ద్వేషం, అసూయలతో ఇలా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.

## ప్రజల నుండి వచ్చే అర్జీలకు జిల్లా అధికారులు సానుకూలంగా
# స్పందించి నాణ్యమైన పరిష్కార మార్గాన్ని చూపాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం హర్షనీయం : రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

రాప్తాడు మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ..

అనంత ఆణిముత్యాల ఎడ్యుకేషన్ సొసైటీకి రూ.1,34,116 మెగా చెక్ అందించిన జిల్లా కలెక్టర్.

అనంత ఆణిముత్యాల ఎడ్యుకేషన్ సొసైటీ కి పదివేల రూపాయల విరాళం అందజేసిన జిల్లా కలెక్టర్.





అనంతపురం, : రాప్తాడు మండల పరిధిలోని ప్రసన్నాయనపల్లి గ్రామం వద్దనున్న ఆర్.జె.సి కల్యాణ మండపంలో రాప్తాడు మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పాల్గొని ప్రజల నుంచి 407 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తీసుకువచ్చారని, ఎటువంటి సమస్యలు లేకుండా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారన్నారు. ప్రజల నుండి వచ్చే అర్జీలకు జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించి నాణ్యమైన పరిష్కార మార్గాన్ని చూపాలన్నారు. జిల్లా కేంద్రంతోపాటు నియోజకవర్గాలలో, మండలాల్లో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అందులో భాగంగా ఈ రోజున రాప్తాడు మండల పరిధిలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అర్జీలలో క్లుప్తంగా సమస్యను తెలియజేయాలని, సమగ్రంగా అర్జీ అందిస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పీపుల్స్ ఫస్ట్ (ప్రజలే ముందు) అని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగిందని, ఈ నేపథ్యంలో గతంలో చాలామంది కలెక్టర్ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయటము, మెసేజ్ చేయడం జరుగుతూ ఉండేవని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కొన్ని ఇబ్బందులు మరియు ఆలస్యం జరిగేవని, అందువల్ల సోషల్ మీడియా ఒక టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఒక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, మంచి స్పందన వచ్చిందని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలు ప్రజల నుంచి రావడం జరుగుతున్నదని, వచ్చిన సమస్యలను కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా రీచ్ అవుట్ అయ్యి ఆయా శాఖలకు సమస్యను తెలియజేస్తారని, వాటిని ఆయా శాఖల అధికారులు చూసి వాటికి సంబంధించిన నివేదికలను, చర్యలను, ఫోటోల ఆధారంగా తయారుచేసి తిరిగి పంపడం జరుగుతున్నదని తెలిపారు. ఈ విషయమై జిల్లాలోని అధికారులు మంచి స్పందనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు అభినందించారు. ఈ పరిష్కరించిన అంశాలను పోస్ట్ చేయడం జరుగుతున్నదని, అలాగే వారు రెస్పాండ్ కూడా అవుతున్నారని తెలిపారు. ప్రజల నుండి వచ్చే అర్జీలను, సమస్యలను జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించాలని, చాలాకాలంగా ఉన్నటువంటి అర్జీలను, సమస్యలను పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులందరూ టూర్ డైరీలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సబ్మిట్ చేయాలన్నారు. ప్రముఖ దినపత్రికలలో వచ్చు ప్రతికూల వార్తలకు సంబంధించి వాటిని పరిశీలించి రీజాయిండర్ నేరుగా డిపిఆర్ఓకు పంపాలని తెలిపారు. ఈనెల 23వ తేదీన జిల్లాస్థాయిలో 'పోషణ పక్వాడ' కార్యక్రమాన్ని చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి వారంలో ఒకరోజు అంగన్ వాడి కేంద్రాన్ని పర్యవేక్షించాలని, అంగన్వాడీ కేంద్రాన్ని పర్యవేక్షించే ప్రొఫార్మాను నియోజకవర్గ ప్రత్యేక అధికారికి షేర్ చేయాలని వారు అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి పంచాయతీ, ప్రతి వార్డు నందు ప్రతిరోజు శానిటేషన్ కు సంబంధించిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. వచ్చే శనివారం నాడు అందరూ మున్సిపల్ కమిషనర్లు, శానిటేషన్ చూసే సిబ్బంది, కమ్యూనిటీ సెక్రటరీలతో డోర్ టు డోర్ కలెక్షన్, ప్రాసెసింగ్, కావలసిన ఇక్విప్మెంట్, ఫండ్స్ తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని, నివేదికలు తయారు చేసుకోవాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీ పరిధిలో గతంలో ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అవి చాలా చోట్ల పనిచేయడం లేదని, ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం దానిని పనిచేసే విధంగా చూడాలన్నారు. కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీ పరిధిలో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లకు స్వచ్ఛ భారత్ మిషన్ లో మాట్లాడడం జరిగిందని, మనకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో రెండవ స్థాయి మూడవ స్థాయి ఎంత నిల్వ ఉంచగలుగుతారో దీనికి సంబంధించి నివేదికలు ఈరోజు పంపాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవరణంలో ఎలక్ట్రానిక్ డిస్ప్లే బోర్డును సెంట్రల్ ఫండ్స్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా అన్ని మున్సిపల్ పరిధిలో ఇలాంటి ఎలక్ట్రానిక్ డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. వీటిలో రాగల 24 గంటల్లో వాతావరణ పరిస్థితులను, ప్రభుత్వ పథకాల వీడియోలను, పోస్టర్లను ప్రదర్శించవచ్చునని, వీటిని వెంటనే ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.%అ% మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్, శక్తి యాప్ కు సంబంధించి డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు మీ ఏరియాలలో హోర్డింగులు పెట్టాలని, ఇప్పటికే పోస్టర్లను ఇవ్వడం జరిగిందని, అలాగే కరపత్రాలను ఇంటింటికి చేరే విధంగా చూడాలన్నారు. మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం హర్షనీయం : రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గం చెందిన ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రాప్తాడు నియోజకవర్గం మండల పరిధిలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గం ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి తమ సమస్యలను తెలియజేయడం జరిగిందని, వీటిలో ఎక్కువ భూ సమస్యలు, నీటి సమస్యలు, పింఛన్ కావాలని, ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డులు, ఇండ్లు కావాలని, ఇలా పలు రకాల సమస్యలతో అర్జీదారులు వచ్చారని, వాటిని జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అలాగే మిగిలిన సమస్యలను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ వచ్చిన ప్రతి అర్జీదారులతో ఓపికతో సావధానంగా వినడం జరిగిందని, అలాగే అనంతపురం జిల్లాలో మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా అభినందించదగ్గ విషయమని తెలిపారు. జిల్లా కేంద్రానికి గ్రామాలలో, మారుమూల పల్లెల ప్రాంతాల నిరుపేద ప్రజలకు వారి సమస్యలను తెలియజేయుటకు వ్యయప్రయాసలు పడి వస్తున్నారనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఏ మండలాల పరిధిలో ఉన్న సమస్యలను ఆ మండలాలలో తెలియజేసే విధంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తద్వారా పేద ప్రజలు వారి సమస్యలను తెలియజేసేందుకు మంచి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అలాగే రెవెన్యూ మరియు ఇతర శాఖల సంబంధించిన పలు రకాల సమస్యలను ఈ నియోజకవర్గ ప్రజలు జిల్లా కలెక్టర్ తెలియజేయడం జరిగిందని, వారు ఈ సమస్యలను ప్రభుత్వం, జిల్లా అధికారులతో చర్చించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. అనంత ఆణిముత్యాల ఎడ్యుకేషన్ సొసైటీకి రూ.1,34,116 మెగా చెక్ ను జిల్లా కలెక్టర్ మరియు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చేతుల మీదుగా అందజేత : అనంతపురం ఉమ్మడి జిల్లాలో 2009 సంవత్సరంలో నిరుపేద విద్యార్థుల సహాయార్థం అప్పుడున్నటువంటి జిల్లా కలెక్టర్ అనంత ఆణిముత్యాలు ఎడ్యుకేషనల్ సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పట్లో సిఎస్ఆర్ ఫండ్స్, కార్పొరేట్ ఫండ్స్, అందరు జిల్లా అధికారులు, ఉద్యోగులు విరాళాలతో దాదాపు అప్పటికి 54 లక్షల రూపాయలు ఉండేవని, మధ్యలో కొంతమంది పేద విద్యార్థులకు సహాయం చేసిన తర్వాత కొంత మొత్తంలో డిపాజిట్ గా నిల్వ ఉన్నదని, ఇది ఏర్పాటు చేసినప్పుడు కొన్ని రోజులు చాలా బాగా జరిగిందని, గత కొన్ని రోజులుగా దాదాపు ఆరు ఏడు సంవత్సరాల నుండి ఈ అకౌంట్ ఇన్ ఆక్టివేట్ అయిందని, దీనిని ఇప్పుడు ఆక్టివేట్ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఏడుగురు విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటికే లబ్ధి పొందడం జరిగిందని, గతంలో దీనిని కలెక్టర్ మరియు ఉమ్మడి జిల్లాలోని ఉద్యోగుల నుండి విరాళాలు సేకరించడం జరిగిందని, అలాగే ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతో దీనిని రియాక్టివేట్ చేయాలనే ఉద్దేశంతో ఈ కమిటీ జిల్లా కలెక్టర్ గారి చైర్మన్ గాను, జాయింట్ కలెక్టర్ సెక్రటరీగాను, ఏవో కలెక్టరేట్ ట్రెజరర్%d% కన్వీనర్ గాను, నోడల్ అధికారిగా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి కొనసాగుతారని తెలిపారు. ఈ అనంత ఆణిముత్యాలకు సంబంధించి విరాళాల సేకరణకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, ఈ కార్యక్రమానికి నా వంతుగా సహాయంగా 10 వేల రూపాయలను ఈ రోజున ఇవ్వడం జరిగిందని, అలాగే ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లాలోని అధికారులు అందరూ మీ వంతు సహాయం అందించాలని కలెక్టర్ తెలిపారు. పేదరికంలో ఉన్నటువంటి విద్యార్థినీ విద్యార్థులకు కోచింగులు, కార్పొరేట్ స్కూళ్లు మరియు కాలేజీలలో విద్యను అభ్యసించడానికి ఈ అనంత ఆణిముత్యాల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, గత కొంతకాలంగా దీనికి సంబంధించిన నిధులు ఉన్న లబ్ధిదారులను గుర్తించకపోవడం, అకౌంటును వినియోగించకపోవడం వలన అకౌంట్ ఇన్ ఆక్టివేట్ కావడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతో ఈ అకౌంట్ ను ఆక్టివేట్ చేసి, విరాళాలను సేకరించి, కమిటీ ద్వారా లబ్ధిదారులను గుర్తించి, కమిటీ ద్వారా వారిని నిర్ణయం తీసుకొని నెలలో మొదటి శుక్రవారం నాడు అనంత ఆణిముత్యాలు కార్యక్రమం ద్వారా పంపిణీ చేయాలని ఉద్దేశంతో ఒక సంవత్సరం పాటు షెడ్యూల్ కూడా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అనంత ఆణిముత్యాలు ఎడ్యుకేషన్ సొసైటీ విరాళాలను ఫోన్ పే ద్వారా కానీ గూగుల్ పే ద్వారా కానీ చెల్లించిన పైకమునకు సంబంధించి రసీదులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంప్రదించి రసీదును పొందాలని, దీనికి సంబంధించి ప్రతి పైసాకు లెక్క చూపే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, దీనికి సంబంధించిన అకౌంట్ నెంబర్ ను జిల్లా అధికారుల వాట్సప్ గ్రూప్ నందు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, రామ్మోహన్, ఆర్డీవో కేశవ నాయుడు, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, డిఈఓ ప్రసాద్ బాబు, డిటిసి వీర్రాజు, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డ్వామా పిడి సలిం భాష, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, డిఎం సివిల్ సప్లై అధికారి రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఎస్డిఎస్పిడి నాగమణి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, మార్కెటింగ్ యాడ్ పిడి సత్యనారాయణ చౌదరి, రాప్తాడు తహసీల్దార్ పి.విజయ కుమారి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ప్రసన్నాయనపల్లి

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో 304 ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాం

లక్ష్యాలకు అనుగుణంగా అధికారుల పని చేయాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్




పుట్టపర్తి, : ప్రజా సమస్య పరిష్కార వేది క'లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ అమలలో భాగంగా పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 304అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి,పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డి ఆర్ డి ఏ పిడి నరసయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖలు హెచ్ ఓ డి ఎస్ నెలవారీ కార్యాచరణ ప్రణాళిక నివేదికలు ఇప్పటికే సిద్ధం చేయబడ్డాయి. నెలవారీ కార్యాచరణ పాయింట్ నివేదికలు ఇప్పటికే లక్ష్యాలను నిర్దేశించాయి. లక్ష్యాలను సాధించడంలో ఏవైనా సమస్యలు ఉంటే, ఆయా శాఖలకు సంబంధించిన విజయవాడ లో ఉన్న ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కరించవలసిందిగా తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాల శాఖ విద్యా ఆధ్వర్యంలోఈ నెల 23వ తేదీలోపు నమోదు డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించండి. 5ం సంవత్సరాల వయస్సు గల పిల్లలను పాఠశాలల్లో చేర్పించండి. మీ మండలాల్లోని పాఠశాలల నమోదు మరియునమోదు లక్ష్యాలను మెరుగుపరచడానికి అన్ని మండల ప్రత్యేక అధికారులు నమోదు డ్రైవ్‌లో పాల్గొనాలి. జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించినప్పుడు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలపై సమగ్ర నివేదికలు రేపటి లోపల సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆదేశించారు. బిపిఎల్ విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి, తద్వారా వారు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశం పొందవచ్చు. తెలిపారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతలు1. ఎం వి వెంకటేష్ హిందూపురం పట్టణంలోని, ముక్కిడి పేట నివసించుచున్నాను. ఇంటి స్థలం మంజూరు చేయవలసిందిగా వినతుల అందజేశారు, కుట్నూరు గ్రామ పొలం సర్వేనెంబర్ నందు 21/3 నందు ఇల్లు మంజూరు చేయవలసిందిగా వినతుల అందజేశారు. 2.ధర్మవరం మండల పరిధిలోని మూడు బావుల సమీపంలో ఎజాంమెంట్ భూమి. 1.9 సెంట్లు భూమి, మా భూమి ప్రక్కన ఉన్న వారు ఆక్రమించుకొన్నారు. మా భూమిని సర్వే చేయించి పట్టాదారు పాస్ బుక్ ను మంజూరు చేయాలని కోరుతూ అర్జీని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మావతి, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, ల్యాండ్ సర్వే ఏడి విజయశాంతి భాయ్ ఎల్ డి ఎంరమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డి సి హెచ్ ఏస్ తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, జెడ్ ఎమ్ సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం , ఐసిడిఎస్ పిడి ప్రతినిధి స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్, ఎస్ సి పి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య,

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, : జిల్లాలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమానంతరం, ఉల్లాస్ కార్యక్రమం కింద జిల్లా స్థాయి కమిటీ కన్వర్జేన్స్ సంబంధించిన పలు అంశాలను జిల్లా కలెక్టర్ సూచించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం కింద స్వయం సహాయక బృందం (ఎస్.హెచ్.జి) సభ్యులు, వంటవారు, సహాయకులు, ప్రభుత్వ రాత్రి వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజిఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారించి ఈ కార్యక్రమం విమాత్నంగా అమలు చేయబడుతోందన్నారు. 2025-26లో జిల్లాలో మొత్తం 33 749మందికి సాక్షరత తీసుకురావాలని లక్ష్యం నిర్దేశించడం జరగగా, అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నిచోట్ల మహిళలు సంతకం పెట్టలేని పరిస్థితి ఆయా సంఘాల్లో ఉందని, వారు సంతకం పెట్టేలా, చదవగలిగేలా చూడాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ఈనెల 16వ తేదీ నుంచి ఆరు రోజులపాటు సర్వే మొదలు పెట్టి నిరక్షరాస్యులను గుర్తించాల్సి ఉందని, సర్వే చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి , పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డి అర్ డి ఎ పిడి నరసయ్యఅడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఆంజనేయులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రైల్వే స్టేషన్ అభివృద్ధిపై సమీక్షించిన ఎంపీ, ప్రభుత్వ సలహాదారు...



కామారెడ్డి : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సోమవారం నాడు రైల్వే అధికారులతో జహీరాబాద్ పార్లమెంటరీ సభ్యుడు సురేష్ షట్కార్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ లు రైల్వే స్టేషన్ అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా రైల్వే స్టేషన్ ప్రవేశ ద్వారం వెడల్పు పనుల్లో 28 మీటర్లు మాత్రమే వెడల్పు చేయాలని మధ్యలో నుండి 14 మీటర్లు ఎడమవైపు 14 మీటర్లు కుడివైపు ఉన్న షాపులు మాత్రమే తొలగించాలన్నారు. షాపులు పోయిన యజమానులకు త్వరలో రైల్వే డిపార్ట్మెంట్ వారు నిర్మించే దుకాణ సముదాయాల్లో వారికి కేటాయించాలన్నారు. రైల్వే ప్రయాణికులకు మరుగుదొడ్లు లేక చాలా అసౌకర్యంగా ఉందన్నారు. అలాగే రైల్వే గేటు వద్ద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మూడు నుంచి ఆరు నెలల లోపు నిర్మించాలన్నారు. ఎంపీ సురేష్ షట్కర్ మాట్లాడుతూ.. ఏఆర్ఎస్ఎస్ స్కీంలో భాగంగా కామారెడ్డి రైల్వే స్టేషన్ మోడల్ రైల్వే స్టేషన్ గా నిర్మించబడుతుందన్నారు. స్థానికుల సౌకర్యం మేరకు రెస్ట్ రూములు నిర్మించాలన్నారు. ప్రయాణికుల కోసం అత్యధిక క్యాంటీన్ లు నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రయాణికులు రెండో నెంబర్ ప్లాట్ ఫారం పై ట్రైన్లు ఎక్కువ నిలుస్తున్నాయన్న కారణంగా అధికారులకు సాధ్యమైనంత వరకు ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ పై ట్రైన్ లు నిలపాలన్నారు. పాత రాజంపేట వద్ద ఒకటి కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు నుండి ఒక ఫ్లైఓవర్ బ్రిడ్జి కోసం ప్రతిపాదనలు పంపించామని ఆది త్వరలో అవి పూర్తవుతాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, టి పి ఎస్, తదితర అధికారులు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మక ప్రధానమంత్రి అవార్డును అందుకున్న ప్రసన్న వెంకటేష్




విజయవాడ : దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రధానమంత్రి అవార్డు (2023)ను ఏ పి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ కార్యదర్శి వి. ప్రసన్న వెంకటేష్ సోమవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో అందుకున్నారు. సోమవారం నాడు 17వ సివిల్ సర్వీస్ డే సంధర్బంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో వికసిత్ భారత్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాని హాజరయ్యారు. ఈ సంధర్బంగా పరిపాలనలో ఉత్తమ పనితీరు కనబరిచిన పలువురు ఐఏయస్ అధికారులకు ఈ అవార్డును కేంద్ర ప్రభుత్వం అందించింది. ప్రసన్న వెంకటేష్ జనవరి 2022 నుంచి జూలై 2024 వరకు ఏలూరు జిల్లాకు తొలి కలెకర్ట్ గా పనిచేసిన సమయంలో ఆయన ప్రజలకు అందించిన సేవలకు గాను ప్రభుత్వం ఈ అవార్డు అందజేసింది. ఆయన ఏలూరు జిల్లా కలెక్టర్ గా పనిచేసిన సమయంలో ప్రభుత్వ పథకాలను విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల అమలులో భాగంగా మహిళలు, బాలికల్లో రక్తహీనత నివారణకు కృషి చేశారు. సామాజిక బాధ్యత చొరవ కింద జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో 'అక్షజ' అనే కార్యక్రమంతో గర్భిణీలు, ప్రసూతి మహిళల ఆరోగ్య సంరక్షణకు పాటుపడ్డారు. ఈ విధంగా, జిల్లాలో సుపరిపాలన అందించడం ద్వారా ఈ అవార్డుకు ఎంపికైన దేశంలోని 10 జిల్లాల కలెక్టర్లలో ప్రసన్న వెంకటేష్ ఒకరు. ఈ సంధర్బంగా అవార్డు అందజేసిన కేంద్ర ప్రభుత్వానికి ప్రసన్న వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిచేందుకు ప్రజా సేవకునిగా శక్తివంచన లేకుండా తాను కృషి చేస్తానన్నారు.

# మూలాలను మరిచిపోకండి - డల్లాస్ విశ్వహిందీ సదస్సులో యార్లగడ్డ



విజయవాడ : దేశమైదేతేనేం మట్టి ఒక్కటే..భాష ఏదైతేనేం మాధుర్యం ఒక్కటేనని తాము ఎక్కడి నుండి ఎదిగామనేది గుర్తుపెట్టుకోవాలని, మూలాలను మరిచిపోకూడదని విశ్వహింది పరిషత్ జాతీయ అధ్యక్షుడు డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ హిందీ సమితి ఆధ్వర్యంలో సోమవారం డల్లాస్ లో నిర్వహించిన' విశ్వ హిందీ దివస్ ' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భాష ఒక్కటే మన ఉనికికి గీటురాయి అని ఆయన అన్నారు. అధ్యయనం, అనువాదం, రచన, పఠనం తదితరాదుల ద్వారా భాషతో ఏదో రూపేణా అనుబంధాన్ని కొనసాగించినప్పుడే తల్లివేరుతో ధృఢమైన బంధం ఏర్పర్చుకోవచ్చునని వెల్లడించారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా అగ్గి రాజేస్తున్న త్రిభాషా సూత్రంపై యార్లగడ్డ ప్రసంగించారు. ఒక మాతృభాష, ఒక విదేశీ భాష, ఒక అన్య భారతీయ భాషను అధ్యయనం చేయాలని త్రిభాషా సూత్రం స్పష్టంగా సూచిస్తున్నప్పటికీ దాన్ని జాతిజనులపై హిందీ రుద్దే ప్రక్రియగా చిత్రీకరించడం విచారకరమన్నారు.భాషాధ్యాయనాలపై ప్రతి పౌరిడికి త్రిభాషా సూత్రం పూర్తి స్వేచ్ఛను కల్పించిందని లక్ష్మీప్రసాద్ స్పష్టం చేశారు. గడిచిన 5వేల ఏళ్లలో ఈ భూంపై నడయాడిన అయిదుగురు వ్యక్తులను మానవాళి ప్రేమించి, ఆదరించి, గౌరవించి, పూజించిందని తెలిపారు. శ్రీకృష్ణుడు, యేసుక్రీస్తు, మహమద్ ప్రవక్త, గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ ఈ జాబితాలో ఉన్నారని అన్నారు.మహాత్ముని కుమారుడు దేవదాస్ గాంధీ దక్షిణ భారత హిందీ ప్రచార సభ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో హిందీ భాష్య వ్యాప్తికి ఉత్తర భారతం నుండి వచ్చిన తొలి హిందీ అధ్యాపకుడని తెలిపారు. మద్రాసులో చక్రవర్తి రాజగోపాలాచారి గృహంలో బసచేసి, హిందీ అధ్యాపకులను తయారుచేసిన దేవదాస్ దక్షిణాది రాష్ట్రాల్లో ఆ భాషను వ్యాప్తిచేయడంలో విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన కృషి ఫలితంగానే ఉత్తరాది వారి కన్నా కూడా మంచి రచనలు దక్షిణాది నుండి వచ్చిన హిందీ రచయితలు వచ్చారని వెల్లడించారు. మద్రాసు నుండి ప్రచురితమైన చందమామ హిందీ పత్రిక, ఆలూరి భైరాగి వంటి వారి రచనలను ఆయన ఉటంకించారు. భాష అనే వారధిపై ప్రపంచాలు చుట్టి రావచ్చునని తెలిపారు. హిందీ భాష వ్యాప్తికి, అధ్యయనానికి అంతర్జాతీయ హిందీ సమితి డల్లాస్ విభాగాన్ని అభినందించారు.అనంతరం అక్కినేనిపై యార్లగడ్డ హిందీలో రచించిన 'అక్కినేని కా విరాట్ వ్యక్తిత్వ్' పుస్తకాన్ని అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సహకారంతో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షురాలు వీణా శర్మ, అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ప్రతినిధులు డా. తోటకూర ప్రసాద్, వెన్నం మురళీ, కల్వల రావు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ శాఖ ఆర్మూర్ ఈఈ..



నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే.. నందిపేట్ కు చెందిన ఓ గుత్తేదారు నుంచి పంచాయతీరాజ్ శాఖ ఆర్మూర్ ఈఈ పనిచేస్తున్న శ్రీనివాస్ శర్మ 7వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని గుత్తేదారు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయగా పక్క పథకం ప్రకారం సోమవారం నాడు ఏసీబీ అధికారులు శ్రీనివాస్ శర్మ లంచం డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం శ్రీనివాస్ శర్మ పై కేసు నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కాగా శ్రీనివాస్ శర్మ ఇంట్లో సోదాలు నిర్వహించారు.

# ధర్మవరం పట్టు వస్త్రాన్ని.... నిమ్మల కుంట కళాకారుల శ్రీకృష్ణుని తోలు బొమ్మలను బహుకరణ .

-తోలుబొమ్మల విశిష్టతను ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ కు వివరించిన సత్య కుమార్.

-తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలి.

-ధర్మవరం నియోజకవర్గానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని ఆహ్వానించిన మంత్రి.



ధర్మవరం రూరల్ : ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. ఈ సందర్భంగా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి తో మాట్లాడుతూ..... ధర్మవరం పట్టు వస్త్రాన్ని, నిమ్మలకుంట కళాకారులు రూపొందించిన శ్రీ కృష్ణుని తోలుబొమ్మను ఆయనకు వివరించి బహుకరించారు . ధర్మవరం పట్టు, నిమ్మలకుంట తోలుబొమ్మల విశిష్ఠత గూర్చి ఆయనకు వివరించారు. మథుర శ్రీ కృష్ణుడి ప్రతిమను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి బహూకరించారు. దేశ, రాష్ట్ర రాజకీయాలు, ప్రభుత్వ పథకాల అమలు, పార్టీ సంస్థాగత అంశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు . తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోవాలని, అలాగే ధర్మవరం నియోజకవర్గాన్ని సందర్శించాలని మంత్రి సత్య కుమార్ కోరారు . దానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సానుకూలంగా స్పందించారు.

# బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 24 నుంచి ఆన్ లైన్ ఉచిత డీఎస్సీ కోచింగ్ ప్రారంభం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపై మంత్రి హర్షం

డీఎస్సీ అభ్యర్థులతో కలిసి చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం

ఇప్పటికే 26 జిల్లాల్లోనూ ఉచిత

డీఎస్సీ కోచింగ్ సెంటర్ల నిర్వహణ

5,200 మందికి ఉచిత శిక్షణ అందించాం...

ఆన్ లైన్ కోచింగ్ కు ఏర్పాట్లు పూర్తి

ఇప్పటికే అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ : మంత్రి సవిత



పెనుకొండ : ఈ నెల 24వ తేదీ నుంచి బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇవ్వనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఇప్పటికే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కూడా స్వీకరించామని తెలిపారు.మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో సత్యసాయి జిల్లా సోమందేపల్లిలోని వెలుగు కార్యాలయంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి డీఎస్సీ అభ్యర్థులతో కలిసి సోమవారం మంత్రి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వాల హయాంలో విద్యా వ్యవస్థను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు.రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్యా రంగంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యంగా గత ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు నిలబెట్టు కున్నారన్నారు.అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పారని, చెప్పినట్లుగానే సీఎంగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టినప్పుడు మొదటి ఫైల్ పై 16,347 టీచర్ పోస్టుల భర్తీకి తొలి సంతకం చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇప్పటికే టెట్ కూడా నిర్వహించామన్నారు. వచ్చే జూన్ నాటికి డీఎస్సీ నిర్వహించడంతో పాటు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్ మెంట్ ఆర్డర్లు కూడా ఇవ్వనున్నామన్నారు. తమది చేతల ప్రభుత్వమని మరోసారి రుజువైందని మంత్రి సవిత తెలిపారు.

## సీఎం చంద్రబాబుకు, లోకేశ్ కు థ్యాంక్స్

తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు రూపొదిద్దుకుంటుందని భావిస్తూ, టీడీపీ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నాయని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర చరిత్రలో 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వాలకే చెందుతాయన్నారు. ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ విధానం తెచ్చింది కూడా సీఎం చంద్రబాబునాయుడుదేనని మంత్రి గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, మెగా డీఎస్సీ నిర్వహణకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సీఎం చంద్రబాబుకు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కు డీఎస్సీ అభ్యర్థులతో కలిసి మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు.

## మెగా పేరుతో జగన్ దగా

డీఎస్సీ నిర్వహిస్తామంటూ నిరుద్యోగ యువతను జగన్ దగా చేశారని మంత్రి సవిత మండిపడ్డారు. అయిదేళ్ల పాటు అదిగో...ఇదిగో అంటూ కాలయాపన చేసి, ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. చివరికి ఎన్నికలకు మూడు నెలల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ అంటూ హడావిడి చేసి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ అసమర్థ కారణంగా ఎంతో విలువైన అయిదేళ్ల కాలాన్ని నిరుద్యోగ యువకులు కోల్పోయారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులను ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద కాపాలా ఉంచిన ఘనుడు జగన్ అని మండిపడ్డారు.

## 24 నుంచి ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్

డీఎస్సీ ద్వారా అత్యధిక ఉపాధ్యాయ పోస్టులు బీసీ అభ్యర్థులే సాధించాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి సవిత వెల్లడించారు. అందుకనుగుణంగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా 26 జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కేంద్రాల ద్వారా 5,200 మందికి ఉచిత డీఎస్సీ శిక్షణతో పాటు కోచింగ్ సమయంలో నెలకు రూ. 1500ల స్టయిఫండ్, మెటీరియల్ కోసం మరో అదనంగా రూ. 1000 అందజేసినట్లు తెలిపారు. గృహిణులు, ఇతర అభ్యర్థుల కోసం ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ అందజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఇప్పటికే అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఈ నెల 24 నుంచి ఆన్ లైన్ ద్వారా డీఎస్సీ కోచింగ్ నిర్వహణా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు డీఎస్సీ అభ్యర్థులు మాట్లాడుతూ, ఇచ్చిన మాటకు కట్టుడుతూ సీఎం చంద్రబాబునాయుడు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంపై హర్షం వ్యక్తంచేశారు. థాంక్యూ సీఎం సార్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముక్తకంఠంతో ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేశ్ కు, మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు డీఎస్సీ అభ్యర్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...




కామారెడ్డి : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో జరుగుతున్న రైతు మహోత్సవ సభ, రైతు అవగాహన కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మంత్రులు, నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి సభ సమావేశం నిర్వహించి, రైతుల కోసం అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖతో కొన్ని స్టాళ్ళను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కొన్ని కారణాలవల్ల రైతు భరోసా అర్ధాంతరంగా నిలిచిపోయిందని తెలిపారు. త్వరలోనే మిగిలిన రైతుల ఖాతాల్లోనూ నిధులు జమ చేస్తామని చెప్పారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటి వచ్చే రాష్ట్ర మరొకటి లేదన్నారు, రైతులకు రెండు లక్షల వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల (కాలేశ్వరం ప్రాజెక్టుకు) ప్యాకేజీ 21. 22 కోట్ల నిధులు కేటాయించిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మరో మూడు సంవత్సరాల కాలంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక రైతుబంధు మాత్రమే ఇచ్చి యంత్రాలు, పనిముట్లపై సబ్సిడీ అన్ని నిలిపివేసి రైతులకు మాయా చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాతో పాటు రుణమాఫీ సబ్సిడీపై యంత్రాలు మరియు విత్తనాలు అందిస్తుందన్నారు. సన్న వడ్లపై 500 రూపాయల బోనస్, రైతు పండించిన పంటకు కొనుకోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారం తిరిగేలోపు వారి అకౌంట్లో డబ్బులు జమ చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు అంతా ఒకటై కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చిందని అన్నారు. ఇది రైతు పక్షపాతి ప్రభుత్వమని అన్నారు. కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్టన్నీ అప్పుల్లో నెట్టేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన సాహసోపేత నిర్ణయాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఆరు గ్యారంటీలతో పాటు సన్నబియ్యం పథకం అమలు చేస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా రేవంత్ రెడ్డి పాలన చేస్తున్నారని కొనియాడారు. కెసిఆర్ తన కుటుంబ అభివృద్ధి కోసం కాళేశ్వరం ప్రాజెక్టులు కట్టి లక్షల కోట్లు దోచుకుందన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం తాగు, సాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేక ఫేక్ వీడియోలతో ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, బిజెపి ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, వినయ్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, కేశవ వేణు, కామారెడ్డి డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాస కల్యాణ మహదాశ్వీరచనంతో ముగిసిన మూడు రోజుల శ్రీ గీతా మందిర మహా సంప్రోక్షణ కుంభాభిషేకం

చివరి రోజున కల్యాణోత్సవానికి హాజరైన వ్యాసాశ్రమ పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానందగిరి స్వామి

మూడు రోజులపాటు ఆధ్యాత్మిక శోభను సంతరింప చేసుకున్న నున్న



విజయవాడ : విజయవాడ రూరల్ మండలం నున్నలోని శ్రీ గీతా మందిరంలో మూడు రోజుల పాటు జరిగిన మహా సంప్రోక్షణ కుంభాభిషేకం ఆధ్యాత్మిక శోభను పురస్కరించుకుంది. శ్రీ శ్రీనివాస కల్యాణ మహదాశీర్వచనంతో మూడు రోజుల మహా సంప్రోక్షణ కుంభాభిషేకం కార్యక్రమాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ పవిత్ర కార్యక్రమం దైవిక కలయికను చూసేందుకు, దీవెనలు పొందేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు నున్నకు తరలివచ్చారు. తిరుపతి సమీపంలోని ఏర్పేడు శ్రీ వ్యాసాశ్రమానికి చెందిన పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానందగిరి స్వామి, ఉత్తరాదికారి శ్రీ అసంగానందగిరి స్వామి, వేద పండితుడు రొంపిచర్ల దత్త కుమార్తో ఆధ్వర్యంలో వైదిక సంప్రదాయాలను పాటిస్తూ వేద పండితులు శ్రీ శ్రీనివాస కల్యాణ మహదాశీర్వచనం నిర్వహించారు. మూడు రోజుల కార్యక్రమాలలో భాగంగా శ్రీ గీతా మందిరంలో ప్రతిష్ఠించిన శ్రీకృష్ణుడికి విశేష అలంకారాలు చేసి పవిత్రమైన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో విష్వక్సేన పూజ, పునహవాచన, అగ్నిధ్యానం, నిత హెూమం, ఉత్త హెూమం మరియు మహా పూర్ణాహుతి ఉన్నాయి. ఈ పూజా కార్యక్రమాలు పూర్తయిన భక్తులకు దర్శనంతోపాటు శ్రీకృష్ణునికి నైవేద్యాలు సమర్పించే అవకాశం కల్పించారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఎలాంటి రద్దీ లేకుండా ఉండేందుకు నిర్వాహకులు నిర్ణీత క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. శ్రీ గీతామందిర మహా సంప్రోక్షణ కుంభాభిషేకం ముగిసిన అనంతరం శ్రీ పరిపూర్ణానందగిరి స్వామి విశ్వాసం, ధర్మం, భక్తి శక్తి అనే అంశాలను ఉద్ఘాటిస్తూ స్ఫూర్తిదాయకమైన భక్తి ప్రసంగాన్ని అందించారు. సానుకూల ఆలోచనలతో నిండిన జీవితాలను గడపాలని, ఆనందాన్ని దైవిక బహుమతిగా స్వీకరించాలని చెప్పారు. ప్రతి జీవిలో దైవత్వం ఉంటుందని, భగవంతునిపై అచంచలమైన విశ్వాసం ఉంచే వారు కాపాడబడతారని ఆయన తెలియజేశారు. ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం విశేష పాత్రను హైలైట్ చేస్తూ, నిజమైన భక్తుడు గురువుకు కీర్తిని తెచ్చిపెట్టేవాడని, గురుదేవుల నుండి విశ్వాసులకు ఆశీర్వాదాలు ప్రవహించేలా చూస్తాడని పేర్కొన్నాడు. ఈ సందర్భంగా శ్రీ గీతా మందిర భక్తబృందం 'అన్న సంతర్పణ' నిర్వహించింది. ఇదిలావుండగా, మూడు రోజుల వేడుకలను సజావుగా పూర్తి చేసేందుకు నున్న రూరల్ పోలీసులు భద్రతా చర్యలు చేపట్టటంతోపాటు చివరి రోజున గ్రామంలోని శ్రీ గీతా మందిరం ప్రాంతంలో ట్రాఫిక్ మళ్లింపును అమలు చేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో విజయవాడ రూరల్ తహశీల్దార్ బి.సుగుణ, నున్న రూరల్ పోలీస్ స్టేషన్ (పాయకాపురం) ఇన్స్పెక్టర్ పి కృష్ణమోహన్, ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రధాన కార్యదర్శి జిటివి రమణ, నున్న పంచాయతీ కార్యదర్శి డి శ్రీనివాసరావు సహా స్థానిక ప్రముఖులు విచ్చేశారు. సోమవారం విజయవాడ సమీపంలోని నున్నలో శ్రీ వ్యాసాశ్రమ పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానందగిరి స్వామి, ఉత్తరాధికారి అసంగానందగిరి స్వామి, అర్చక స్వామి రొంపిచర్ల దత్త కుమార్ ఆధ్వర్యంలో వేదపండితులు శ్రీ శ్రీనివాస కళ్యాణ మహదాశీర్వచనం నిర్వహించారు. విజయవాడ సమీపంలోని నున్నలో మూడు రోజుల పాటు సాగిన గీతా మందిరం మహా సంప్రోక్షణ కుంభాభిషేకం ముగింపు సందర్భంగా సోమవారం జరిగిన శ్రీ శ్రీనివాస కళ్యాణ మహదాశీర్వచనం కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదవాళ్లు ఇచ్చిన అర్జీలకు గౌరవం ఇచ్చి తగిన పరిష్కారం చూపించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : పేదవాళ్లు ఇచ్చిన అర్జీలు చాలా పవిత్రమైనవని, అర్జీలకు గౌరవం ఇచ్చి తగిన పరిష్కారం త్వరితగతిన చూపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ మరియు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కు సంబంధించి తాను క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని, అయితే పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారం తగిన విధంగా లేదని, సరైన ప్రణాళిక ప్రకారం అర్జీలను ఎవరికి రాశామో ఆ అధికారికే వెళ్లేలా చూడాలన్నారు. తాను క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్ళినప్పుడు ఇచ్చిన అర్జీలు, చాంబర్ వద్ద ఇచ్చిన అర్జీలను పిజిఆర్ఎస్ లో ఈ-ఫైల్ చేసి ఎక్కించాలని, వాటికి ఈ ఫైల్ నెంబర్ ఇవ్వాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ సభ్యులు, పీజీఆర్ఎస్ సిబ్బంది ఒక వ్యవస్థ ఏర్పాటు చేసుకొని సమస్యకు పరిష్కారం ఇవ్వాలన్నారు. అర్జీలకు ఎలాంటి పరిష్కారం చూపించలేదు అనేది ఎక్కడా ఉండరాదని, వచ్చిన అర్జీకి సంబంధించి ఏ అధికారికి ఎండార్స్ చేసామో ఆ అధికారికి పంపించాలని, దీనిని రోజు ఫాలో అప్ చేయాలన్నారు. వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కారం చేయాలన్నారు. వచ్చేవారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల అధికారులు, ఆయా శాఖల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు అధికారులంతా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిటిసి వీర్రాజు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతి పునర్నిర్మాణం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు రావడం శుభ సూచికం- ఎంపీ కలిశెట్టి"



న్యూఢిల్లీ,: ఆంధ్రా భవన్, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు గారు న్యూఢిల్లీలో ఆంధ్ర భవన్ వద్ద మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అమరావతి పునర్మాణ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రావడం శుభ సూచకం అని తెలుపుతూ రేపు ముఖ్యమంత్రి గారు పలువురు కేంద్ర మంత్రులతో సమావేశం అవుతారని రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రులు కలుస్తున్నారుని, ప్రధాని పర్యటన కోసం ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆసక్తితో ఎదురుచూస్తున్నారని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి సూచికని తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి సహాయ సహకారాలతో ఈసారి అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్ణయిత సమయంలోనే పూర్తి చేస్తామని గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయి కాబట్టి ప్రధాని సహాయ సహకారాలు అవసరమని, ప్రధాని అమరావతికి రావడం ద్వారా పెట్టుబడిదారుల్లో ప్రజల్లో కొత్త శక్తి ఉత్సాహం వస్తాయని,తద్వారా పెట్టుబడులు పెట్టడానికి అనేకమంది పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారని తెలియజేసిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు, ఐటీ %ఐ% కమ్యూనికేషన్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు గారు.

## రాష్ట్ర ప్రభుత్వం జీడి పంటకు కు గిట్టుబాటు ధర హామీని వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే మోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు




పలాస : స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎన్నికలకు ముందు జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, జీడి బోర్డ్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఎందుకు అమలు చేయడం లేదని వారు ప్రశ్నించారు. జీడీకి గిట్టుబాటు ధర లేకపోవడంతో జీడి రైతులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడిపప్పు ధర ఆకాశానికి అంటుతుంటే జీడి పిక్కల ధర పాతాళంలోకి పోతు దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీడికి గిట్టుబాటు ధర ప్రకటించకుండా నిమ్మకి నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం జీడికి గిట్టుబాటు ధర ఎందుకు ప్రకటించడం లేదని వారు ప్రశ్నించారు. జీడి కి మద్దతు ధర ప్రకటించడం ద్వారా రైతాంగం జీడిపంటలు విస్తారంగా పండించడం ద్వారా జీడి పరిశ్రమలు అభివృద్ధి చెంది వేలాదిమంది కార్మికులకు ఉపాధి దొరుకుతుందని తద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరిగి మరిన్ని అనుబంధ పరిశ్రమలు వస్తాయని, వలసల నివారించబడతాయని అన్నారు. జీడి పిక్కలు 80 కేజీల బస్తాకు 16 వేల రూపాయలు చెల్లించి ప్రభుత్వమే ఆర్. ఎస్ . కె. ల ద్వారా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జీడి రైతులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక జీడిపి క్కలు కొనుగోలు పూర్తయ్యే వరకు విదేశీయ జీడిపిక్కలను దిగుమతి నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లాలో ఐ టి టి ఏ ఏర్పాటు చేయాలని , జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని ఎన్నికలలో ఇచ్చిన హామీని అమలు చేయాలని, గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్. గణపతి జీడి రైతుసంఘం జిల్లా కన్వీనర్ తేప్పల .అజయ్ కుమా ర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర దర్యాప్తు చేపడతాం

- తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు
- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



గార : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీకూర్మం దేవస్థానంలో నక్షత్ర తాబేళ్ల మృతి, దహనం చేసిన ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపడతామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని శ్రీకూర్మం నక్షత్ర తాబేళ్లను ఆలయ ఈవో కార్యాలయం వెనుక దహనం చేసిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. అలాగే ఆలయంలో ఎన్ని తాబేళ్లు ఉన్న దానిపైన ఆరా తీశారు. తాబేళ్ల సంరక్షణ చేపడుతున్న గ్రీన్ మెర్సీ సంస్థ లెక్కల ప్రకారం 212 తాబేళ్లు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఆలయ ఆవరణలో అన్నే తాబేళ్లు ఉన్నాయని ఎమ్మెల్యే వివరించారు. దహనం చేసిన తాబేళ్లను అవశేషాలను సేకరించి పశుసంవర్ధక శాఖ అధికారులు పోస్టుమార్టం నిమిత్తం తరలించారన్నారు. ఉన్నవాటికి ఏమైనా వ్యాధులు ఉన్నాయో అనే దానిపై కూడా అధికారులు పరీక్షలు జరుపుతున్నారని వివరించారు. తాబేళ్లను ఎవరు దహనం చేశారో తమకు తెలియని ఆలయ అధికారులు, సిబ్బంది చెబుతున్నారని, తాబేళ్లను దహనం చేసిన ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించి దోషులకు గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ పరిసరాల్లో పరిశుభ్రం పాటించడంతో పాటు భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



నంద్యాల జిల్లా డోన్ : మహిళల ఆర్థిక స్థిరత్వం, స్వయం ఉపాధి సాధన లక్ష్యంగా డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు, డోన్ పట్టణంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ఈరోజు బీసీ మహిళల కోసం ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్థిరత్వం, స్వయం ఉపాధి సాధన లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా మూడు నెలల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణ కార్యక్రమం పూర్తైన అనంతరం, ప్రతి మహిళకు ఒక కుట్టు మిషన్‌ను ఉచితంగా పంపిణీ చేయనున్నది. ఈ పథకం ద్వారా డోన్ పట్టణానికి చెందిన మొత్తం 144 మంది పేద బీసీ మహిళలు లబ్ధి పొందబోతున్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని, తమ జీవనోపాధిని మెరుగుపరచుకోవాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ పిలుపునిచ్చారు.

## కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, ఇది చేతల ప్రభుత్వం మంత్రి సవితమ్మ

రాష్ట్ర చరిత్రలో 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది



సోమందేపల్లి : కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని ఇది చేతుల ప్రభుత్వం అని మంత్రి సవితమ్మ తెలిపారు. పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు చిత్రపటం కు పాలాభిషేకం చేసిన డీఎస్సీ అభ్యర్థులు ఈ సందర్భంగా మంత్రి సవితమ మాట్లాడుతూ విద్యా రంగంలో అనేక సంస్థలకు మంత్రి లోకేష్ స్వీకారం చుట్టాల న్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని మంత్రి తెలిపారు..ఈ విద్యా సంవత్సరంకు ముందుగానే డీఎస్సీ నిర్వహించి 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు.డీఎస్సీ అంటే చంద్రబాబు,చంద్రబాబు అంటే డిఎస్సీ .అని రాష్ట్ర చరిత్రలో 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి తొలి సంతకం చేశారని తెలిపారు .గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికలకు మూడు నెలల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ అంటూ హడావిడి చేసి నిరుద్యోగులను దగా చేశారన్నారు. ఇప్పటికే 26 జిల్లాల్లోనూ ఉచిత డిఎస్సి కోచింగ్ సెంటర్లు నిర్వహించామని తెలిపారు. ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ విధానం తెచ్చింది కూడా టిడిపి ప్రభుత్వమని, వైసీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయులను బార్లు, బ్రాందీ షాపుల దగ్గర కాపలా పెట్టారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు మరియు పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# చదువులో వెనుకబడి, జీవితంలో రాణించిన వారెందరో

పరీక్షలు,మార్కులు,అభ్యసన సామర్థ్యాల పరిశీలనకే పరిమితం -జిల్లా కెరీర్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్- శ్రీరామ్





నంద్యాల జిల్లా డోన్ : డోన్ పట్టణంలో సోమవారం నాడు కేజీబీవీ లో మరియు ప్యాపిలీ కేజీబీవీ లో నంద్యాల జీసీడివో నాగసువర్చల ఆధ్వర్యంలో పదవతరగతి పరీక్ష ఫలితాలు రానున్న సందర్భంగా విద్యార్థినులకు నంద్యాల జిల్లా కెరీర్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ శ్రీరామ్ 'కేవలం పరీక్షలు, మార్కులే జీవితమా?' అనే అంశం పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీరామ్ మాట్లాడుతూ.... ఏపీజే అబ్దుల్ కలాం, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, అబ్రహం లింకన్, బిల్ గేట్స్, మార్క్ జూకర్‌బర్గ్, సచిన్ టెండుల్కర్, కమలహాసన్, మహేంద్ర సింగ్ ధోని, విరాట్ కోహ్లి, పవన్ కళ్యాణ వీరందరి ప్రయాణం ఉన్నత చదువులతో ప్రారంభం కాలేదు అని, కొందరు పాఠశాల స్థాయిలోనే చదువు మానేస్తే, మరికొందరు కళాశాల పరీక్షల్లో ర్యాంకుల్లో వెనుకబడ్డారని, అయినప్పటికీ, విద్యే జీవితం కాదని వారు గుర్తించి, వివిధ రంగాలలో ఉన్నత స్థాయి కి చేరారు. కానీ నేటి కాలంలో పరీక్షల్లో 100 మార్కులు, టాపర్ ర్యాంకులు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో ప్రవేశాలు ఇవే ప్రస్తుతం విద్యార్థుల జీవిత లక్ష్యాలుగా మారిపోయాయి అని, ర్యాంకుల కోసం పోటీపడుతూ, పిల్లలు సహృదయత, స్నేహబంధాలు, విలువల పట్ల ఆసక్తిని కోల్పోతున్నారన్నారని . తల్లిదండ్రులు పిల్లలను ఇతరులతో పోల్చడం వల్ల తక్కువతన భావన పెరుగుతుందని ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడమే కాక, వారు జీవితాన్ని ఒక పోటీగా మాత్రమే చూడడం అలవాటు పడతారని అంతే కాకుండా తల్లి దండ్రులు అత్యధిక మార్కులు రావాలని లక్ష్యాలు పెట్టడం, విద్యార్థులకు తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తోంది అని తెలిపారు. పరీక్షలో తక్కువ మార్కులు వస్తే బాధ పడాల్సిన అవసరం లేదు అని,పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ ఏ తరగతి అయినా ఉత్తీర్ణత సాధించకపోయినా, తక్కువ మార్కులు వచ్చినా, జీవితంలో శాశ్వతంగా వెనుకబడిపోతామనే భిప్రాయం తప్పు అని... జీవితాన్ని ఒక పరీక్షతో నిర్ణయించలేం! అని విద్యార్థుల కు దిశనిర్దేశం చేసాడు. నేలకు కొట్టిన బంతి ఎంత గట్టిగా పైకి ఎగురుతుందో, అదే విధంగా విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించాలన్న తపనతో ఉన్నత స్థితికి చేరుకోవాలి,అని సలహా ఇచ్చాడు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడుతూ పరీక్షల ఫలితాల వెలువడే సందర్భంలో విద్యార్థుల తల్లిదండ్రుల కు సూచనలు ఇచ్చారు.విద్యార్థుల లో ఆశించిన మార్కులు రానట్లయితే ఆత్మవిశ్వాసాన్ని తగ్గించే వ్యాఖ్యలు చేయడం సరికాదని, విద్యార్థుల ను ఇతరులతో పోల్చడం మంచిది కాదని,తల్లిదండ్రుల అభిరుచులను పిల్లలపై రుద్దకుండా వారి మెరుగైన భవిష్యత్తుకు సహాయపడాలి అని సూచనలు ఇచ్చారు.పరీక్ష ఫలితాల సమయం లో తక్కువ మార్కులు వచ్చినప్పుడు పిల్లలు ఒంటరిగా మారుతారని, ఆత్మవిశ్వాసం కోల్పోయే అవకాశం ఉంది అని. వారి ప్రవర్తనలో మార్పులు కనిపిస్తే సత్వరమే వారి మనోస్థితిని అర్థం చేసుకోని మనోస్థైర్యాన్ని పెంపొందించే చర్యలు తీసుకోవాలి అని తెలియజేశారు జీవితంలో రాణించడానికి కేవలం పరీక్షలు, మార్కులే కాదు! వాటి తొ పాటు, సృజనాత్మకత, నైపుణ్యం, తపన, ఆత్మవిశ్వాసం- వంటి లక్షణాలు నిజమైన విజయానికి మార్గం చూపుతాయి అని తక్కువ మార్కులు వచ్చినా కూడా భవిష్యత్ లో అవకాశాలు చాలా ఉన్నాయని.. ప్రయత్నాలు చేస్తూ ఉంటే.. విద్యార్థులు తప్పకుండా జీవితంలో గొప్ప విజయాన్ని సాధించగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్యాపిలీ కేజీబీవీ ప్రిన్సిపాల్ ప్రియాంక, డోన్ కేజీబీవీ ప్రిన్సిపాల్ జోషి హెలెన్, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.. ముస్లిం కమిటీల సోదరులు



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో నూతన వక్ఫు సవరణ చట్టమును రద్దు చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ముస్లిం కమిటీల సోదరులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆయుఫ్ ఖాన్ అధ్యక్షతన ధర్మవరం జామియా మసీదు, మదీనా మసీదు, అంజుమాన్ కమిటీల ఆధ్వర్యంలో, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ర్యాలీలో సంయుక్త ముస్లిం కమిటీల సోదరులు హిందువులు క్రిస్టియన్ సోదరుల మద్దతుతో గత తొమ్మిది రోజుల రిలే నిరాహార దీక్షలు అనంతరం ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆర్డీవో మహేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, షేకు మెసేజ్, గ్రేస్,య్యా, సుందర్ సింగ్, మౌలానా అబుతాహీర్, తయోబ్, అభూతురాబ్, సిపిఐ, సిపిఎం, వైఎస్సార్సీపి నాయకులు, సిఐటియు, ఏఐటియుసి, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఎమ్మార్పీఎస్, బహుజన సమాజ్ పార్టీ, పలు పార్టీల నాయకులు ఈ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేశారు.

## వక్ఫ్ బోర్డు నూతన సవరణ చట్టాన్ని రద్దు చెయ్యాలి.. ముస్లిం సోదరులకు మద్దతు పలికిన సిపిఐ పార్టీ నాయకులు.



ధర్మవరం (: శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో వక్ఫ్ బోర్డు నూతన సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు తో పాటు సిపిఐ పార్టీ నాయకులు పూర్తిగా మద్దతు పలికి ర్యాలీలో పాల్గొన్నారు. అదేవిధంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎర్రంశెట్టి రమణ ఈ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులు చేస్తున్న ర్యాలీ కి భారత కమ్యూనిస్టు పార్టీ గా మద్దతు తెలియజేస్తూ ర్యాలీ లో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఇలాంటి నల్ల చట్టాలు ఎన్ని తెచ్చిన గాని తిప్పి కొట్టడానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, రజక సంఘం పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా సమాఖ్య నాయకులు లింగమ్మ,లలితమ్మ, ఈరమ్మ పాల్గొన్నారు.

## ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమానికి 79 వినతులు.



శ్రీకాకుళం : జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పిర్యాదులు స్వీకరణ, పరిష్కార కార్యక్రమంలో 79 పిర్యాదులు అందాయి. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం లో జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి గారు ఆదేశాలు మేరకు అదనపు ఎస్పీ(అడ్మిన్) కెవి రమణ ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, నమోదు మరియు పరిష్కార కార్యక్రమంలో ప్రజల నుంచి 79 పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ కాల్స్ ద్వారా తక్షణమే తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ క్రమంలో అదనపు స్వయంగా అర్జీ దారులుతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలన్నారు.

## సంజీవపురం గ్రామంలో రైతు సురేంద్ర నాయుడుని పరామర్శించిన ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.

వ్యవసాయం మన జీవనాధారమైన రంగం.

రైతును లక్ష్యంగా చేసుకొని జరిపే దాడులు ఏ రాజకీయానికీ, సమాజానికీ మంచివికావు. - ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలంలోని సంజీవపురం గ్రామంలో రైతు సురేంద్ర నాయుడు ఐదు నెలల క్రితం తనకు చెందిన రెండు ఎకరాల పొలంలో నాటిన 580 దానిమ్మ చెట్లలో, ఆదివారం గుర్తు తెలియని దుండగులు 43 చెట్లను ధ్వంసం చేశారు. విషయాన్ని తెలుసుకున్న ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సోమవారం బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి రైతు సురేంద్ర నాయుడును పరామర్శించారు. అనంతరం సంఘటన జరిగిన తోటకు స్వయంగా వెళ్లి ధ్వంసమైన దానిమ్మ చెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం మన జీవనాధారమైన రంగం. ఇలాంటి విధ్వంసకర చర్యలు రైతుల మనోబలాన్ని దెబ్బతీసే పనులు. రైతును లక్ష్యంగా చేసుకొని జరిపే దాడులు ఏ రాజకీయానికీ, సమాజానికీ మంచివికావు. తదనంతరం పోలీసు అధికారులతో మాట్లాడి ఈ ఘటనపై పూర్తి వివరాలను సేకరించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత రైతుకు న్యాయం జరగే విధంగా బీజేపీ పూర్తిగా అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## ఫార్మర్స్ పరివార్ హెూల్సేల్ మార్ట్ ప్రారంభోత్సవం




నంద్యాల జిల్లా బేతంచర్ల : బేతంచర్ల పట్టణంలో సోమవారం నాడు ఫార్మర్స్ పరివార్ హెూల్సేల్ మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. మార్ట్ ప్రారంభోత్సవాన్ని చైర్మన్, నిర్వాహకులు మరియు స్థానిక ప్రజల సమక్షంలో ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ,రైతుల శ్రమకు గౌరవం లభించాలంటే ఈ తరహా ప్రత్యక్ష మార్కెటింగ్ ప్లాట్‌ఫార్మ్‌లే మార్గం అని ఇది ఒక ఆత్మనిర్భర్ భారత్ దిశగా వేసిన సుస్థిరమైన అడుగు అని పేర్కొన్నారు. రైతుల నుండి నేరుగా సరుకులు వినియోగదారులకు అందించడమే ఈ మార్ట్ యొక్క ప్రధాన లక్ష్యమని చెప్పారు. మధ్యవర్తుల అడ్డంకులను తొలగించి, న్యాయమైన ధరలకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను వినియోగదారులకు అందించడం ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు, ప్రజలకు కూడా ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ మార్ట్‌లో కూరగాయలు, ధాన్యం, పప్పులు, నిత్యావసర వస్తువులు వంటి అనేక రకాల సరుకులు నేరుగా రైతుల నుండే సేకరించి తక్కువ ధరలకు, ఉత్తమ నాణ్యతతో వినియోగదారులకు అందించబడతాయని తెలియజేశారు.



## 24 న కలెక్టరేట్ ధర్నా ను జయప్రదం చేయండి.. భవన నిర్మాణ ఇతర కార్మిక సంఘం



: సోమందేపల్లి మండల కేంద్రంలోని వాల్మీకి సర్కిల్ నందు భవనం మరియు నిర్మాణ ఇతర కార్మికులతో కలిసి ఈనెల 24వ తేదీన కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ( సిఐటియు ) జిల్లా నాయకులు కంబాలప్ప రవి అధ్యక్షతన కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.

## పిజిఆర్ఎస్ ద్వారా సమస్యలు పరిష్కారం ఆర్డీవో మహేష్.




ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా తీసుకు వెళుతున్నాను ఆర్డిఓ మహేష్ తెలిపారు. సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు స్థలాలు, రోడ్లు , నకిలీ పట్టాలు మరియు పొజిషన్ సర్టిఫికెట్లు, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు, ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్లకు సంబంధించి ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా ముందుకు తీసుకెళుతున్న అన్నారు. ఆన్లైన్లో ఒకరి పేరు సాగులో ఒకరు ఉండడం మా దృష్టికి వచ్చాయని వాటిని పరిశీలన చేసి పరిష్కార చేస్తున్నామన్నారు. ఇందులో కొన్ని ల్యాండ్ సంబంధించిన కేసులు కోర్టులో పెండింగ్ ఉండడం వలన పార్టీలు కార్యకర్తల పరిష్కారం చేయలేకపోతున్నాను అన్నారు. అంతేకాకుండా ఆఫ్లైన్లో పొజిషన్ సర్టిఫికెట్లు గతంలో ఇచ్చిన వాటిపై కూడా పరిశీలించేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్లను సకాలంలో అందించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చినటువంటి సమస్యలను 45 రోజులలో పరిష్కారం చేసేందుకు అధికారుల పైన తీవ్ర ఒత్తిడి చేస్తున్నాను అన్నారు . అంతేకాకుండా రేషన్ డీలర్ షాపుల్లో జరుగుతున్నటువంటి ఇబ్బందికర పరిస్థితులను వాటిని కూడా సకాలంలో నివారణ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు.

## జూనియర్ కళాశాల వ్యాయామ విద్య నిర్వీర్యం కావడం దారుణం.. వ్యాయామ ఉపాధ్యాయులు.




ధర్మవరం (ప్రజా సమాచార్) ఏప్రిల్ 21: శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం జూనియర్ కళాశాల వ్యాయామ విద్య నిర్వీర్యం కావడం దారుణమని జూనియర్ కళాశాల వ్యాయామ విద్య విద్యార్థుల పాలిట శాపంగా మారిందని వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్ర ,కల్పనా, పద్మావతి, సరళ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు బాలుర కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఏపీ డైరెక్టర్ వారి ఆదేశాలను అనుసరించి, సర్ప్లు టీచింగ్ పోస్టులుగా గుర్తించి 84 జూనియర్ కళాశాలలకు అవసరం నిమిత్తం పోస్ట్ బదలాయింపు పోస్ట్ చేయడానికి జోనల్ వారీగా చేయడానికి ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గతంలో కొన్ని కళాశాలలకు పోస్ట్ శాంక్షన్ కాకపోవడం అను సాకుతో బలోపేతమైన విద్యా వ్యవస్థ ఉన్న కళాశాల నుండి బదలాయింపు మార్పు చేయడం వలన ముఖ్యంగా వ్యాయామ విద్యను కళాశాల స్థాయిలో నిర్వీర్యం అయ్యే స్థితికు రావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా జోన్స్ 1,2,3,4 లలో షిఫ్ట్ ప్రకారం ఆరు కన్వెన్షన్ ప్రకారము 193 మొత్తం 199 జోన్ 4 అయిన రాయలసీమ జిల్లాల ఎందరి జూనియర్ కళాశాలలో షిఫ్ట్ అండ్ కన్వర్షన్ గా మొత్తంగా 83 ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్ లెక్చరర్స్ పోస్టును ఇతర సబ్జెక్టులకు కన్వర్షన్ చేయడానికి డైరెక్టర్ ఆదేశాలు అనుసరించి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మార్పులో భాగంగా ప్రత్యేకించి వెనుకబడిన రాయలసీమ ప్రాంత విద్యార్థులకు వ్యాయామ విద్య నుండి లభించే భవిష్యత్తు సౌకర్యాలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కావున విద్యాశాఖ డైరెక్టర్ సమీక్షించి విద్యార్థులకు తగు న్యాయం చేయడం కొరకై ఫిజికల్ ఎడ్యుకేషన్ లెక్చరర్ పోస్టులను యధాస్థితిగా కొనసాగించి న్యాయం చేయాలని వారు కోరారు. విద్యార్థుల భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కూడా కోరుతున్నారని వారు తెలిపారు.

# యూపీ సీఎంకు ధర్మవరం పట్టు వస్త్రం, నిమ్మలకుంట తోలుబొమ్మను బహూకరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం : ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గారికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రసిద్ధిగాంచిన ధర్మవరం పట్టు వస్త్రం, నిమ్మలకుంట తోలుబొమ్మను బహుకరించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో భాగంగా మంత్రివర్యులు సోమవారం యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా మంత్రిగారు ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించిన ధర్మవరం పట్టు వస్త్రాన్ని, నిమ్మలకుంట కళాకారులు రూపొందించిన శ్రీ కృష్ణుని తొలుబొమ్మను ఆయనకు బహూకరించి, ధర్మవరం పట్టు గురించి, నిమ్మలకుంట తోలుబొమ్మల విశిష్ఠత గురించి ఆయనకు వివరించారు. యోగి ఆదిత్యనాథ్ సత్యకుమార్ ని సాదరంగా ఆహ్వానించి మథుర శ్రీకృష్ణుడి బహూకరించారు. అనంతరం ఇరువురు దేశ, రాష్ట్ర రాజకీయాలు, ప్రభుత్వ పథకాల అమలు, పార్టీ సంస్థాగత అంశాల గురించి చర్చించారు. తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోవాలని, అలాగే ధర్మవరం నియోజకవర్గాన్ని సందర్శించాలని సత్యకుమార్ గారు యోగి ఆదిత్యనాథ్ గారిని కోరగా దానికి ఆయన సానుకూలంగా స్పందించారు.

# విద్యుత్ అదాలత్ ద్వారా వినియోగదారులు సమస్య పరిష్కారం

## రిటైర్డ్ జడ్జ్ శ్రీనివాస ఆంజనేయ మూర్తి



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికగా ప్రత్యేక విద్యుత్ అదాలతో వినియోగదారుల సమస్యలను పరిష్కారం దిశగా తీసుకువెళ్తుంది అని రిటైర్డ్ జడ్జ్ విద్యుత్ తదాల చైర్పర్సన్ శ్రీనివాస ఆంజనేయమూర్తి తెలిపారు. పిజిఆర్ఎస్ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం మార్కెట్ యార్డ్ సబ్స్టేషన్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి రిటైర్డ్ జడ్జ్ శ్రీనివాస్ ఆంజనేయమూర్తి, సభ్యులు రామ్మోహన్రావు అంజనీ కుమార్ విజయలక్ష్మి వారి ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కార వేదిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పై అధికారులు ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలోని ధర్మవరం టౌను ధర్మవరం టౌన్ టు లో మరియు రూరల్ ప్రాంతాల్లోని బత్తలపల్లి తాడిమర్రి సెక్షన్లకు సంబంధించిన ప్రత్యేక విద్యుత్ తగాలతో నిర్వహించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సమస్త కు చెందిన అధికారులు ఈ అదాలకు హాజరవుతున్నారని వీరి సమక్షంలో వినియోగదారుల సమస్యలు ఏమైనా ఉంటే రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లయితే వాటిని పరిష్కార దిశగా తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఏడిఈ- లక్ష్మీనరసింహారెడ్డి, ఏవో రామస్వామి, ఏ ఏ ఓ రామకృష్ణ, ఏఈలు నాగభూషణం, కొండారెడ్డి, జానకి రామయ్య, శివయ్య, రవి తో పాటు 50 మంది వినియోగదారులు పాల్గొన్నారు.

# కరోనా సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను విజయవాడ ఎక్స్ ప్రెస్ రైళ్ళను తక్షణమే పునర్ధించాలి : సిపిఐ వినతి



నంద్యాల జిల్లా : జిల్లాలో కరోనా సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను ఎక్స్ప్రెస్ రైలను తక్షణమే పునర్ధించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర జిల్లా ప్రతినిధి బృందం నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు. సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్ రంగనాయుడు. జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా పకృద్దీన్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సుంకయ్య. జి నాగరాముడు. పాల్గొన్నారు. నిరంతరం కరువు కాటకాలతో అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాలో పూర్వ ఆంధ్రప్రదేశ్ రాజధాని కర్నూల్ నుండి నేటి రాజధాని విజయవాడ కోస్తా ప్రాంతాలకు సౌకర్యంగా ఉండేవిధంగా నడుస్తున్న రైళ్లను కరోనా సందర్భంగా రద్దు చేయడం ద్వారా 4 సంవత్సరాలు గడిచిన తిరిగి పునర్ధించకపోవడంతో ప్రతినిత్యం విధులు నిర్వహించే ఉద్యోగులు చిరు వ్యాపారాలు వ్యాపారస్తులు చదువుకునే విద్యార్థులు చిరు ఉద్యోగాలు చేసుకునే యువకులు రైతులు వ్యవసాయ కూలీలు పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్డు సౌకర్యం కూడా సరిగా లేనందున ప్రజల సౌకర్యం ఈ కింది రైలు తక్షణమే ప్రవర్తించి ప్రజలకు సౌకర్యం కలిగించాలని అన్నారు. హుబ్లీ విజయవాడ రైల్ నెంబర్17329. విజయవాడ హుబ్లి రైలు నెంబర్17330. బెంగళూరు కంటోన్మెంట్ విజయవాడ. నెంబర్56504. విజయవాడ బెంగళూరు కటోన్మెంట్ రైలు నెంబరు 56503. ప్యాసింజర్ రైలు పాత సమయానికే తక్షణమునదించాలని గుంతకల్లు కర్నూల్ రైలును కర్నూలు గుంతకల్ ప్యాసింజర్లు పునర్ దించి పాత సమయానికే నడపాలని నంద్యాల నుండి వయా డోన్ మీదుగా ప్రస్తుతం కర్నూలు వరకు నడుస్తున్న రైలు నెంబర్77210 ను అనంతపురం వరకు పొడిగించాలని పూర్వ రాజధాని కర్నూలు నుండి మచిలీపట్నం రైలు నెంబర్07068. మచిలీపట్నం నుండి కర్నూలుకు రైలు నెంబర్07067 ఎక్స్ప్రెస్ రైలు పొందించాలని. పూర్వ రాజధాని కర్నూల్ నగరం నుండి కాకినాడ కాకినాడ నుండి కర్నూల్ నగరంకు ఎక్స్ప్రెస్ తక్షణమే పునర్ధించి ప్రస్తుతం నడుస్తున్న మహబూబ్నగర్ విశాఖపట్నం రైలు నెంబర్ 12862. విశాఖపట్నం మహబూబ్నగర్ రైల్ నెంబర్12861 ఎక్స్ప్రెస్ రైలు డోన్ వరకు పొడిగించాలని హుబ్లీ నర్సాపూర్ ఎక్స్ప్రెస్ రైల్17226. నర్సాపురం హుబ్లి ఎక్స్ప్రెస్ రైలు నెంబర్ 17225 ను పారిశ్రామిక పట్టణం బేతంచెర్లల్లో హాల్ట్ ఏర్పాటు చేయాలని. డోన్ రైల్వే జంక్షన్ లో అన్ని ప్లాట్ఫారం లను కలుపుతూ వృద్ధులు దివ్యాంగులకు ప్రయాణ సౌకర్యం కోసం లిఫ్ట్ ను రూపేన్ ఏర్పాటు చేసి రైల్వే ప్రయాణంలో వృద్ధు లకు జర్నలిస్టులకు ఇచ్చే రాయితీలను పునర్ధించాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

# జమ్మూ కాశ్మీర్ నుంచి పేదలకు పేదలకు కానుక





నంద్యాల జిల్లా డోన్((ప్రార్థన సమయం ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగకు పేదలకు చీరలు ఇస్తున్న విషయము ఫేస్బుక్లో చూచి నా వంతుగా పేదలకు సహాయం చేయమని జమ్ము కాశ్మీర్ లో ఉద్యోగరీత్యా ఉండే జానా విజయ్ కుమార్ ఆర్థిక సహాయం చేసిన జానప్రభాకర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం కొత్తపల్లె గ్రామానికి చెందిన విజయ్ కుమార్ జమ్ము కాశ్మీర్లో ఉద్యోగం చేస్తున్నారు ప్రార్థన ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగకు పేదలకు చీరలు ఇవ్వడం పేదలకు భోజనం పెట్టడం ఫేస్బుక్లో చూచి స్పందించి నా వంతుగా పేదలకు చీరలు ఇవ్వమని ఆర్థిక సహాయం చేసినాడు ఇటువంటి మనసు ప్రతి ఒక్కరు కలిగి నలుగురికి పనికొచ్చే పనులు ఎవరు చేసినా సహాయ సహకారాలు అందించాలని పేదలకు సహాయం చేయడం వల్ల దేవుడు మనకు సమృద్ధిగా ఇస్తాడని జానప్రభాకర్ ఈ సందర్భంగా తెలిపినాడు తీసుకున్న బీద విధవరాలు దాత కుటుంబం చల్లగా ఉండాలని దీవించినారు

# ఫోక్స కేసులో ముద్దాయి అరెస్టు రిమాండ్ కు తరలింపు

నంద్యాల జిల్లా డోన్ : డోన్ పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నందు పోక్సో కేసు నమోదైంది. ఈ సందర్భంగా పోలీసులు వారు మాట్లాడుతూ న ఈ కేసులో 20/ వ తేదీ సాయంత్రం 09 సంవత్సరాల బాలిక తన తల్లితండ్రుల ఆదేశాల మేరకు పిండి గింజలు తీసుకుని కొండపేట లో ఉన్న పిండి మిల్లు కు వెళ్లిందని. పిండి మిల్లు ఓనర్ ఎవ్వరు లేని సమయం లో బాలిక పైన లైంగిక దాడి చేశాడు అని అన్నారు.అది గమనించిన అక్కడ చుట్టుపక్కల వారు బాలిక తల్లిదండ్రుల కు విషయం తెలపగా అందరు వచ్చి బాలికను రెస్క్యూ చేశారు.బాధిత బాలిక తర్వాత జరిగిన విషయాన్ని తన తల్లి కి చెప్పింది. బాలిక తల్లి ఫిర్యాదు ఆధారంగా, డోన్ పట్టణ పోలీస్ స్టేషన్లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయబడింది. సోమవారం ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడమైనది. పోలీసులు తెలిపారు

# నేషనల్ స్కూల్ గేమ్స్ పోటీల్లో

## బంగారు పథకం సాధించిన విద్యార్థులు



నంద్యాల జిల్లా ప్యాపిలి : 68 వ నేషనల్ స్కూల్ గేమ్స్ 2024 -25 లో గుజరాత్ లోని రాజ్కోట్ నందు జరిగిన పోటీల్లో ప్యాపిలి మండలం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ హైస్కూల్, ప్యాపిలి మండలం, నంద్యాల జిల్లా నుండి 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ 2024 -25లో గాను రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు, బంగారు పతకాన్ని సాధించడం అభినందనీయమని అన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులు కే. వైషాలి, 10వ తరగతి రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో 2 బంగారు పతకాలు, బి. సురేఖ, స్విమ్మింగ్ పోటీల్లో 1 వెండి పతకం మరియు 1 కాంస్య పతకం,ఎం. అర్చన, స్విమ్మింగ్ పోటీలో 1 కాంస్య పతకం. ఎం. వెంకటేశ్వరి, సైక్లింగ్ పోటీలో 1 కాంస్య పతకం,సాధించడం జరిగింది.అనంతరం విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ,యు. సరళాదేవి, ఫిజికల్ డైరెక్టర్: జి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు మరియు తల్లి తండ్రులు పాల్గోన్నారు.

# విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు



కర్నూలు జిల్లా 1: కర్నూలు జిల్లా యాంటీ నార్కోటిక్ టీం ఈగల్ సెల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్స్ కాలనీ సమీపంలో ఉన్న సాయి కృష్ణ డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు డ్రగ్స్ మరియు దాని యొక్క దుష్పరిమానాలను చట్టాలపై అవగాహన కల్పిస్తూ అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు కళాశాల ప్రిన్సిపాల్, కర్నూల్ త్రీ టౌన్ ఎస్ఐ బాల నరసింహులు ఈగల్ సెల్ సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ మరియు 3టౌన్ సిబ్బంది మరియు ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు

# పుట్లూరులో 79వ సోమవారం అన్నదాన కార్యక్రమం:-



శింగనమల,: శింగనమల నియోజకవర్గం, పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడిలో 79వ సోమవారం అన్నదాన కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం మండల ఎమ్మార్వో కార్యాలయం సమీపంలోని గుడిలో అభివృద్ధి చర్యల భాగంగా చేపట్టబడింది. ఈ పుణ్య కార్యక్రమంలో ప్రముఖ దాతలు ఆర్. ఓబులేసు,ఎం.వి.సుబ్బయ్య, ములి హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.అలాగే భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి పాల్గొని మాత మహిమను కొనియాడారు.స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. గుడి అభివృద్ధి కోసం ఈ తరహా కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# అక్రమ మట్టి తరలింపు అడ్డుకున్నందుకు వైసీపీ కార్యకర్తపై దాడి:-

**టీడీపీ కూటమి పాలనలో నియంత్రణలేమి - కార్యకర్తల మధ్య ఘర్షణలు పెరిగిన పరిస్థితి.!**





శింగనమల(: అనంతపురం జిల్లా, శింగనమల నియోజకవర్గం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి టీడీపీ కార్యకర్తల దౌర్జన్యాలకు అడ్డుకట్టలేని పరిస్థితి కనిపిస్తోంది.శింగణమల మండలం లోలూరు గ్రామంలో ఒక తీవ్ర ఘటన చోటు చేసుకుంది.అక్రమ మట్టి తరలింపును అడ్డుకునేందుకు వెళ్లిన వైసీపీ కార్యకర్త అంజన్ రెడ్డిపై టీడీపీ నాయకులు చౌదరి,కొండా,నలపరెడ్డి, నారాయణ స్వామి రాడ్డులతో దాడి చేసినట్లు సమాచారం. తలకు బలమైన గాయాలు కలిగిన అంజన్ రెడ్డిని అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఘటనపై కేసు నమోదై దర్యాప్తు కొనసాగుతోంది.

# జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందాం:-

**బండ్లపల్లిలో ప్రజా గర్జన జల్లి విల్సన్ పిలుపు.!**

**జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించేందుకు కష్టజీవుల పాదయాత్ర ప్రారంభం.!**



శింగనమల,: శింగనమల నియోజకవర్గం, నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో ప్రజా ఉద్యమానికి వేదికైంది.వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో,మాజీ ఎమ్మెల్సీ మరియు సంఘం గౌరవాధ్యక్షులు జల్లి విల్సన్ "కష్టజీవుల పాదయాత్ర"కు జెండా ఊపారు."జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలి, కూలీలకు జీవన గౌరవం కల్పించాలి" అంటూ ఆయన పిలుపునిచ్చారు.ఉపాధి హామీ చట్టం ద్వారా కూలీలకు జీవిత భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని,ప్రతి కూలీకి సంవత్సరానికి రూ.12,000 ఉపాధి భృతి,రోజుకు రూ.700 కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు.వందల 200 రోజుల పని, సమయానికి వేతనాలు, వలసలకు చెక్ ఇవే ఈ ఉద్యమ నినాదాలు.ఈ ఉద్యమానికి సిహెచ్ కోటేశ్వరరావు,సిపిఐ నేతలు జగదీష్,జాఫర్,వేమయ్య, పాల్యం నారాయణస్వామి, ఆవుల శేఖర్,వెంకట్రావు, కాంగ్రెస్ మైనార్టీ నేత దాదా గాంధీ,ఇతర జిల్లాల కార్మిక నేతలు సహకారం అందించారు.ఈ ప్రాంతం అంటే ఉపాధి చట్టం ప్రారంభమైన పుణ్యభూమి.మన్మోహన్ సింగ్,సోనియా గాంధీ లు తొలిసారి నాటియూపి ఏవన్ గ్రామం నుంచే ఈ చట్టాన్ని ప్రారంభించారన్న విషయాన్ని నార్పల మండలఅధ్యక్షులు గంగాధర్, కమ్యూనిస్టు నేతలు గుర్తు చేశారు.ప్రతి గ్రామానికీ గళం కావాలి,అని కార్యకర్తలు నినదించారు.ప్రజల సమస్యలకు పరిష్కారం కోరుతూ వారు చేస్తున్న పోరాటం ప్రజలకు ఆశాజ్యోతి అన్నారు.

# నార్పల ఉపాధి హామీ పథకంలో ఎంపిడిఓ భాస్కర్ నేతృత్వంలో కీలక మార్పులు:-

శింగనమల: శింగనమల నియోజకవర్గం, నార్పల ఉపాధి హామీ పథకాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయడానికి నార్పల మండలంలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టారు. జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ ఆదేశాలతో, ఎంపిడిఓ భాస్కర్ ఆదివారం ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి పలు సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో పథకానికి సంబంధించిన ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో చర్చలు జరిపారు. పంచాయతీల్లో కొత్త బాధ్యతలు అప్పగించడం ద్వారా స్థానిక పరిపాలనలో మార్పులు తీసుకొచ్చారు. అలాగే,మండలానికి ఇటీవల చేరిన సిబ్బందిని కొత్త బాధ్యతలతో నియమించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు,వలసలను నివారించేందుకు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసర ముందని ఎంపిడిఓ సూచించారు.పథక అమలు లో పారదర్శకతకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. అవినీతి ఆరోపణలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఓలు ఎర్రమ్మ,రమేష్ రామారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంపీటీసీ శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బొందలవాడలో వయో వృద్ధులకు, దివ్యాంగులకు నేరుగా సామగ్రి పంపిణీ:-

**అర్హుల ఇంటి వద్దకే సహాయం తీసుకెళ్లిన - వైస్ సర్పంచ్ ఆలం వెంకట నరసా నాయుడు.!**





శింగనమల,: శింగనమల నియోజకవర్గం, నార్పల మండలం, బొందలవాడ గ్రామంలో వైస్ సర్పంచ్ ఆలం వెంకట నరసా నాయుడు ఆధ్వర్యంలో వయోవృద్ధులు మరియు విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ సహాయ పథకాల ప్రకారం ఉపకరణాలు పంపిణీ చేసారు,అర్హత కలిగిన లబ్ధి దారుల ఇంటి వరకు వెళ్లి, నేరుగా వారికి అవసరమైన సామగ్రిని అందజేయడం ఈ కార్యక్రమంలోని ప్రత్యేకతగా నిలిచింది.ఈ సందర్భంగా అలం వెంకట నరసా నాయుడు మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రతిసారీ పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోంది.వయో వృద్ధులు,దివ్యాంగులకు అవసరమైన సాయాన్ని ప్రభుత్వ పథకాల ద్వారా అందించడమే మా లక్ష్యం," అని పేర్కొన్నారు.అలాగే రైతులకు,ఇతర పేద ప్రజలకు సబ్సిడీ రుణాలు మరియు ఉపకరణాలు అందించడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.లబ్ధిదారులు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# మానస రెడ్డి,వీదీదీూ,మీూ , గైనకాలజిస్ట్ హాస్పిటల్: స్త్రీల ఆరోగ్యానికి విశ్వసనీయ కేంద్రం




శింగనమల: అనంతపురం జిల్లా, శింగనమల నియోజకవర్గం, డాక్టర్ "కే,మానస రెడ్డి, ,గైనకాలజిస్ట్ నేతృత్వంలో అనంతపురంలోని సాయి నగర్,3వ క్రాస్ లో ఉన్న మానస హాస్పిటల్,మహిళల ఆరోగ్య సంరక్షణలో ఒక కొత్త మలుపు తిప్పింది.ఈ హాస్పిటల్ లో ప్రసూతి,స్త్రీల వ్యాధులు,హైరిస్క్ గర్భధారణలు,సంతానలేమి మరియు ఇతర స్త్రీల ఆరోగ్య సంబంధిత సమస్యలకు ఆధునిక చికిత్సలు అందిస్తున్నాయి.డాక్టర్ మానస రెడ్డి మరియు అనుభవజ్ఞులైన వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో,ఇన్ఫెర్టిలిటీ చికిత్సలో ప్రత్యేక నిపుణత్వం చూపిస్తూ,ఈ హాస్పిటల్ లో మహిళల ఆరోగ్య పరిరక్షణలో ఒక ప్రముఖ కేంద్రంగా మారింది.ఈ సేవలు ఆడవారికి ఉత్తమమైన ఆరోగ్య సంరక్షణను అందిస్తున్నాయి,ఇది ఒక గొప్ప అవకాశంగా పేర్కొనవచ్చు.మహిళల ఆరోగ్యపరమైన సమస్యలపై దృష్టి పెట్టి,అత్యుత్తమ వైద్య సేవలు అందించడం ఈ హాస్పిటల్ యొక్క లక్ష్యంగా సాగుతుంది.

# జకివుల్లా మృతి తెలుగు దేశం పార్టీకి తీరని లోటు ఆలం నరసా నాయుడు:-





శింగనమల,: అనంతపురం జిల్లా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యుని కుమారుడు కె.యం.జకివుల్లా గుండెపోటుతో హైదరాబాదు లోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ విషాద ఘటనపై రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జకివుల్లా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నేతల్లో ముంటిమడుగు కేశవరెడ్డి, శ్రీధర్ చౌదరి,రామలింగారెడ్డి, ఆదినారాయణ ఉన్నారు. జకివుల్లా కుటుంబాన్ని పరామర్శించిన నరసా నాయుడు, "తన స్నేహితుడిని కోల్పోవడం చాలా బాధాకరం" అని అన్నారు.అనంతరం అశోక్నగర్లోని కబరస్తాన్లో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# భారతీయ వస్త్రధారణలో వాన్స్-ఉష పిల్లలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: ఇరు దేశాలకు లాభదాయకంగా ఉండే వాణిజ్య ఒప్పందం దిశగా భారత్, అమెరికా అధికారుల మధ్య జరుగుతున్న చర్చలు చెప్పుకోదగ్గ ప్రగతి సాధించడాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా ఉపాధ్యక్షుడు స్వాగతించారు. సోమవారం వారిద్దరూ ప్రధాని నివాసంలో ఇరు దేశాల అధికారులతో కలిసి రక్షణ, ఇంధనం, వ్యూహాత్మక సాంకేతిక పరిజ్ఞానంలో మరింత సహకారం గురించి విస్తృతంగా చర్చలు జరిపారు. చర్చల అనంతరం మోదీ వాన్స్ కుటుంబానికి విందు ఇచ్చారు. తెలుగింటి అల్లుడైన జేడీ వాన్స్ తన భార్య ఉషా చిలుకూరి, ముగ్గురు పిల్లలతో విందుకు హాజరయ్యారు. చర్చల సందర్భంగా మోదీ అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ ఈ ఏడాదే ట్రంప్ భారతదేశ పర్యటనకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ, వాన్స్ అనేక జాతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. రష్యా-ఉక్రెయిన్ సమస్యను ఇరు దేశాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్న అభిప్రాయాన్ని మోదీ, వాన్స్లు వ్యక్తం చేశారు. ట్రంప్ తలపెట్టిన మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ లాంటిదే తాను తలపెట్టిన వికసిత భారత్ అని మోదీ గుర్తు చేశారు. తన కుటుంబం పట్ల మోదీ కనబరచిన ఆదరాభిమానాలకు వాన్స్ సంతోషం వ్యక్తం చేశారు. భారత ప్రజలతో స్నేహం, సహకారం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇరు దేశాలకూ లాభదాయకంగా ఉండే సహకారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ ప్రకటించారు. వాన్స్ తన కుటుంబం, అధికారులతో కలిసి ఎయిర్ఫోర్స్ 2 విమానంలో ఉదయం 9.50 గంటలకు ఢిల్లీలో దిగారు. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వారికి స్వాగతం పలికారు. ఆయనతోపాటే వచ్చిన కుమారులు ఎవాన్(8), వివేక్(5), కుమార్తె మిరాబెల్(4) ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అబ్బాయిలు కుర్తా పైజామా వేసుకోగా, కుమార్తె నీలాకుపచ్చ అనార్కలీ డ్రెస్లో మెరిసింది. రాగానే వాన్స్ కుటుంబం యమున ఒడ్డున ఉన్న అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించింది. ఆలయం తన పిల్లలకు బాగా నచ్చిందని వాన్స్ చెప్పారు. వాన్స్ కుటుంబం జన్పథ్ లోని సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రియల్ ఎంపోరియంను సందర్శించారు.

## అందుకే సినిమాలకు దూరమయ్యాను: రంభ



కుటుంబం ప్రోత్సాహం వల్లే తిరిగి సినిమాల్లోకి రావాలని నిర్ణయించుకున్నట్లు రంభ తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నటనకు విరామం తీసుకోవడం గురించి మాట్లాడారు. ఇంటర్నెట్ డెస్క్: 1990ల్లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించారు నటి రంభ . ఈ హీరోయిన్ సినిమాలకు దూరమై 15 ఏళ్లు గడిచాయి. ప్రస్తుతం ఓ టీవీ రియాలిటీ షోకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. వివాహం అనంతరం కెనడాలో స్థిరపడినట్లు వెల్లడించారు. ఇప్పుడు మళ్లీ తెరపై కనిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

### నా కుటుంబం వల్లే రీఎంట్రీ..

నా పిల్లలకు ఒక వయసు వచ్చేవరకూ తల్లిగా పూర్తి బాధ్యత తీసుకున్నాను. వారిని దగ్గరుండి చూసుకున్నాను. ఇప్పుడు మా బాబుకు 6 ఏళ్లు. కుమార్తెలకు 14, 10 ఏళ్లు. వాళ్లు ఇప్పుడు ఎవరిపైనా ఆధారపడకుండా పనులు చేసుకుంటున్నారు. వాళ్లను చూసుకోవడం కోసమే నేను ఇన్నేళ్లు సినిమాలకు దూరమయ్యాను. కానీ, నాకు సినిమాలపై ఉన్న ఆసక్తి నా భర్తకు తెలుసు. ఆయన ప్రోత్సాహంతోనే ఈ షోకు న్యాయనిర్ణేతగా వ్యవహరించేందుకు అంగీకరించాను. ఈ షో కోసం నన్ను సంప్రదించినప్పుడు ఇందులో భాగం కావాలా, వద్దా అని ఆలోచించాను. నా కుటుంబం నన్ను పోత్సహించింది.

### ఏప్రిల్ చివరి వారం అలరించే చిత్రాలు.. ఆకట్టుకునే వెబ్‌సిరీస్‌లు

### ఎంతో భయపడ్డాను..

మొదటిసారి ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా భయపడ్డానో ఇటీవల ఈ కార్యక్రమం కోసం డ్యాన్స్ వేసినప్పుడు అంతే భయపడ్డాను. వ్యాన్‌లో నుంచి కిందకు రావడానికి కూడా సంకోచించాను. కానీ, ఒక్కసారి స్టేజ్ మీద డ్యాన్స్ వేశాక అందరి చప్పట్లు నాలో భయాన్ని పోగొట్టాయి. 30 ఏళ్ల క్రితం మేజిక్ మరోసారి రిపీట్ అయిందన్నారు.

### నటన నా రక్తంలోనే ఉంది..


ఇటీవల ఒక ప్రారంభోత్సవానికి వచ్చాను. అక్కడి జనాలు నాపై ఎంతో ఆదరణ చూపారు. వారు నన్ను ఆదరించిన తీరు చూసిన తర్వాత నాకు సినిమాలపై మరోసారి ఆసక్తి కలిగింది. 15 ఏళ్లు దూరమైనప్పటికీ నటన నా రక్తంలోనే ఉంది. నాతో పాటు ఇండస్ట్రీకి వచ్చిన ఎంతోమంది నేటికీ నటిస్తూనే ఉన్నారు. అందుకే నేను కూడా మరోసారి వెండితెరపై కనిపించాలని నిర్ణయించుకున్నాను.



## భార్యలకి రోగాలు వస్తే, విడాకులు ఇస్తున్న భర్తలు..

నాగచైతన్య, సమంతలు ప్రేమించి పెళ్లి చేసుకొని టాలీవుడ్ బెస్ట్ పెయిర్స్‌లో ఒకరిగా నిలిచారు. ఎంతో అన్యోన్యంగా ఉండే ఈ జంట ఊహించని విధంగా కొన్ని సంవత్సరాలకే విడాకులు తీసుకున్నారు. నాగచైతన్య, సమంతలు ప్రేమించి పెళ్లి చేసుకొని టాలీవుడ్ బెస్ట్ పెయిర్స్‌లో ఒకరిగా నిలిచారు. ఎంతో అన్యోన్యంగా ఉండే ఈ జంట ఊహించని విధంగా కొన్ని సంవత్సరాలకే విడాకులు తీసుకున్నారు. ప్రస్తుతం ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు.అయితే విడాకుల ప్రకటన తర్వాత చై, సామ్ అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు లేదు నాగచైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా పెద్ద యుద్ధమే చేస్తున్నారు. ఒక్కోసారి సమంత.. నాగ చైతన్యది తప్పు అన్నట్టు ఇన్‌డైరెక్ట్ కామెంట్స్ చేసింది. తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ కామెంట్స్ చేస్తుంది. కాని నాగ చైతన్య ఎప్పుడు మాట్లాడింది లేదు. అయితే సమంత, నాగ చైతన్య విడాకులకి కారణం ఇప్పటి వరకు ఎవరికి తెలియదు. వీరిద్దరు విడిపోవడానికి ఖచ్చితమైన కారణాలు వెల్లడించకపోవడంతో అనేక ఊహాగానాలు నెట్టింట చక్కర్లు కొడుతూ ఉంటాయి. తాజాగా సమంత లైక్ వివాదం రగిల్చింది అనే చెప్పాలి. వైవాహిక బంధాలు విచ్ఛిన్నం కావడంపై వచ్చిన ఒక సోషల్‌మీడియా పోస్ట్‌ను సమంత లైక్ చేయడంతో ఇప్పుడు వారి విడాకుల విషయం హాట్ టాపిక్ అయింది. సమంత లైక్ చేసిన పోస్ట్ సారాంశం చూస్తే..అనారోగ్యంతో ఉన్న భార్యను వదిలించుకోవడానికే భర్తలు మొగ్గు చూపుతున్నారనేది ఆ పోస్ట్ కాన్సెప్ట్. జీవిత భాగస్వామి తీవ్ర అనారోగ్యానికి గురైతే, ఆ భర్త భార్యను వదిలేయడానికి ఇష్టపడుతున్నాడు. అయితే, మహిళలు మాత్రం భర్త ఆరోగ్యం బాగోకపోయినా అతడిని విడిచిపెట్టాలని ఏ మాత్రం అనుకోవడం లేదు. సర్వే ప్రకారం కూడా ఇది రుజువైంది. భార్యతో ఎమోషనల్ అటాచ్‌మెంట్ లేకపోవడం వల్లే భర్త ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నాడని సర్వేలో తెలియజేయగా, ఆ పోస్ట్‌ని సమంత లైక్ చేయడంతో సోషల్ మీడియాలో వారి విడాకుల విషయం చర్చనీయాంశం అయింది. కొందరు నెటిజన్స్.. సమంతకి మయోసైటిస్ అని తెలియడం వల్లనే నాగ చైతన్య విడాకులు ఇచ్చాడని, సమంత ఇప్పుడు దానిని ఇలా ఇన్‌డైరెక్ట్‌గా తెలిపిందని కామెంట్ చేస్తున్నారు.

## సమంత అంత మాట అనేసింది ఏంటి..



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అభినయంతో స్టార్ హీరోయిన్‌గా మారింది. మొన్నటి వరకు కేవలం సౌత్ ఇండస్ట్రీ కి మాత్రమే పరిమితమైన ఈ అమ్మడు ఇప్పుడు పాన్ ఇండియా లెవెల్ లో కూడా సత్తా చాటుతుంది అవి చూస్తుంటే సిగ్గేస్తుందంటూ కామెంట్ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అభినయంతో స్టార్ హీరోయిన్‌గా మారింది. మొన్నటి వరకు కేవలం సౌత్ ఇండస్ట్రీ కి మాత్రమే పరిమితమైన ఈ అమ్మడు ఇప్పుడు పాన్ ఇండియా లెవెల్ లో కూడా సత్తా చాటుతుంది. తన జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన వాటన్నింటిని ఎదుర్కొంటూ ముందుకు సాగుతుంది. సమంత ఇప్పుడు నిర్మాతగా మారి 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' అనే బ్యానర్ ని స్థాపించింది. ఈ బ్యానర్ పై ఆమె కొత్త వాళ్ళతో శుభమ్ అనే చిత్రం చేస్తుంది.మే 9న విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించి సమంత జోరుగా ప్రమోషన్ కార్యక్రమాలు చేస్తుంది. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా సమంత రీసెంట్‌గా నెల్లూరు లోని %ూం% గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌లో నిర్వహించిన ఒక ఈవెంట్ లో పాల్గొంది. హీరోయిన్ గా తన కెరీర్ స్టార్ట్ చేసినప్పుడు నటన గురించి పెద్దగా తెలియదని, తాను నటించిన మొదటి రెండు సినిమాలు ఇప్పుడు చూస్తే సిగ్గుగా అనిపిస్తూ ఉంటుందని సమంత పేర్కొంది. ఆ సినిమాలలో సమంత అంత దారుణంగా ఉంటుందని, వాటిని చూసినప్పుడల్లా నేను ఇంకా బాగా యాక్ట్ చేస్తే బాగుండు అని అనిపిస్తూ ఉంటుంది అని సమంత స్పష్టం చేసింది. శుభమ్ చిత్రం లో అందరూ కొత్తవాళ్లే నటించారు. కానీ సినిమా చూస్తున్నంతసేపు వాళ్ళు కొత్త నటీనటులుగా ఏ మాత్రం అనిపించరు. వారి నటన నన్ను చాలా ఆకట్టుకుంది. ఎంతో అద్భుతంగా సినిమా ఉంటుంది. అందరి మనస్సులని హత్తుకునేలా ఈ చిత్రం ఉంటుంది. ఇందులో నటించిన నటీనటులు భవిష్యత్‌లో పెద్ద రేంజ్‌కి వెళతారు అని నేను రాసిస్తాను అంటూ సమంత జోస్యం చెప్పింది. ప్రస్తుతం సమంత చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక ఇదిలా ఉంటే ప్రవీణ్ కండ్రేగుల అనే నూతన దర్శకుడు శుభం చిత్రంతో ఇండస్ట్రీ కి పరిచయం కాబోతున్నాడు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రీయా వంటి వారు ఈ చిత్రంలో ప్రధాన పాత్ర

# శివశక్తిగా తమన్నా మేజిక్ చేసిందా?

ఓదెల రైల్వేస్టేషన్‌కు సీక్వెల్‌గా రూపొందిన మరో సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'ఓదెల2'. సంపత్ నంది కథ అందించటం, తమన్నా కీలక పాత్ర పోషించడంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. మరి ఈ మూవీ ఎలా ఉంది? ఎలాంటి థ్రిల్ పంచింది.

చిత్రం: ఓదెల2బీ నటీనటులు: తమన్నా, హెబ్బాపటేల్, వశిష్ఠ ఎన్.సింహా, మురళీ శర్మ, శరత్ లోహితాశ్వ, యువ, నాగ మహేశ్ తదితరులుబీ సంగీతం: బి.అజనీశ్ లోకనాథ్‌బీ సినిమాటోగ్రఫీ: సౌందరరాజన్‌బీ ఎడిటింగ్: అవినాశ్‌బీ నిర్మాత: డి. మధుబీ రచన: సంపత్ నందిబీ దర్శకత్వం: అశోక్ తేజబీ విడుదల: 17-04-2025 ఓటీటీలో విడుదలై మంచి ఆదరణ దక్కించుకున్న సినిమా 'ఓదెల రైల్వేస్టేషన్'. క్రైమ్ థ్రిల్లర్‌గా ముస్తాబైన ఈ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ నేపథ్యంతో 'ఓదెల 2'ను తీసుకొచ్చారు దర్శక, రచయిత సంపత్ నంది. తమన్నా కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం ఎలాంటి అనుభూతి అందించింది? తొలి భాగంలాగే హిట్టు మాట వినిపించిందా?

### కథేంటంటే...

ఇది ఓదెల గ్రామంలో జరిగే కథ. ఆ ఊరిలో కొత్తగా పెళ్లైన అమ్మాయిల్ని అత్యాచారం చేసి చంపుతున్న తిరుపతి (వశిష్ఠ ఎన్ సింహా)ని అతని భార్య రాధ (హెబ్బా పటేల్) నరికి చంపి జైలుకు వెళుంది. తిరుపతి పీడ విరగడైందని ప్రజలు ఆనందపడేలోపు అతని ఆత్మ.. ప్రేతాత్మగా మారి ఊరి ప్రజలపై పగ తీర్చుకోవడం మొదలు పెడుతుంది. ఊరిలో రెండు పెళ్లిళ్లు జరగ్గా.. తిరుపతి ప్రేతాత్మ వేరొకరి శరీరంలోకి ప్రవేశించి, ఆ నవ వధువుల్ని అత్యాచారం చేసి చంపేస్తుంది. దీంతో తిరుపతి భయంకర దుష్టశక్తిగా మారాడన్న విషయం ఓదెల వాసులకు తెలుస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? తిరుపతి ప్రేతాత్మ ఓదెలలో ఇంకెన్ని ప్రాణాలు బలి తీసుకుంది? ఓదెలను కాపాడటానికి వచ్చిన నాగ సాధువు భైరవి (తమన్నా)కి.. తిరుపతి ప్రేతాత్మకు మధ్య ఎలాంటి పోరు నడిచింది?అన్నది చిత్ర కథ.

### ఎలా సాగిందంటే..








ఓదెల తొలి భాగం కథ ఎక్కడైతే ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ కథ మొదలవుతుంది. అయితే అది పూర్తిగా క్రైమ్ థ్రిల్లర్ సినిమాగా సాగితే.. ఇది మాత్రం ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైంది. టీజర్, ట్రైలర్లు చూసినప్పుడే ఇది ఓ ప్రేతాత్మకు.. పరమాత్మకూ మధ్య జరిగే యుద్ధమని ప్రేక్షకులకు ఓ స్పష్టత వచ్చేసింది. నిజానికి ఈ లైన్ విన్నప్పుడు కథలో 'అరుంధతి' ఛాయలు.. కథానాయిక క్యారెక్టరైజేషన్ విషయంలో 'అఖండ' చిత్రం గుర్తు రాక మానవు. దర్శకుడు సంపత్ కథను రాసిన తీరు.. తెరపైకి తీసుకొచ్చిన విధానం చూస్తే ఈ రెండు హిట్ సినిమాల్ని మిక్సీలో వేసి బయటకు తీశాడేమో అన్న ఫీలింగే కలుగుతుంది. 'ఓదెల'లో తిరుపతి తలను పట్టుకుని రాధ పోలీస్‌స్టేషన్‌కు రావడంతో కథ మొదలవుతుంది. అచ్చం అలాగే ఈ రెండో భాగంలో రాధ తలను ఓ చిన్నపాప పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చే విజువల్‌తో ఆసక్తికరంగా మొదలవుతుంది. అక్కడి నుంచి ప్రేక్షకుల్ని కథలో వెనక్కి తీసుకెళ్లాడు దర్శకుడు. రాధ జైలుకు వెళ్లాక తిరుపతి శవానికి ఊరి ప్రజలు సమాధి శిక్ష విధించడం.. కట్ చేస్తే ఆ వెంటనే అతను ప్రేతాత్మగా పురుడు పోసుకోవడం.. సమాధి నుంచి బయటకొచ్చి నవవధువును అత్యాచారం చేసి హత్య చేయడం.. ఎలిమెంట్స్ అన్నీ థ్రిల్లింగ్‌గానే ఉంటాయి. కానీ, ఆ తర్వాత నుంచే కథంతా రొటీన్‌గా మారిపోతుంది. తిరుపతి ఆత్మ పదే పదే ఒకే రీతిలో సమాధిలో నుంచి బయటకొచ్చే తీరు.. నవవధువుల్ని బలి తీసుకునే విధానం అంతా రిపీట్ మోడ్‌లో చూస్తున్నట్లే ఉంటుంది. సన్నివేశాల్లో పెద్దగా కొత్తదనమూ కనిపించదు. ఇలా విరామ సన్నివేశాల వరకు కథనమంతా ఊహలకు తగ్గట్లుగానే సాగిపోతూ ఉంటుంది. సరిగ్గా విరామానికి ముందు భైరవి పాత్రను కథలోకి తీసుకొచ్చారు దర్శకుడు. దీనికోసం ఆవుల్ని కాపాడే యాక్షన్ సీక్వెన్స్‌తో ఆమెకు ఓ ఎలివేషన్‌ను ఏర్పాటు చేశారు. ఇక ద్వితీయార్ధం పూర్తిగా భైరవి తిరుపతి ప్రేతాత్మ నేపథ్యంలో సాగుతుంది. కానీ, వీళ్లిద్దరి మధ్య జరిగే పోరులో బలమైన సంఘర్షణ కనిపించదు. 'అరుంధతి'లో పశుపతి భీకర ప్రేతాత్మగా మారడానికి బలమైన బ్యాక్‌స్టోరీ ఉంటుంది. కానీ, దీంట్లో తిరుపతి అంతటి స్థాయి భీకర ప్రేతాత్మగా మారడాన్ని కన్విన్సింగా చూపించలేకపోయారు. అలాగే భైరవిగా తమన్నా పాత్రకు ఇచ్చిన ఎలివేషన్‌కు.. ఆ తర్వాత తిరుపతి ప్రేతాత్మతో జరిగే పోరులో ఆమె తలపడే విధానానికి అసలే మాత్రం పొంతన ఉండదు. ఓ మామూలు ప్రేతాత్మ ముందు శివశక్తి అయిన ఆమె పదే పదే నిలువలేకపోవడమన్నది సగటు ప్రేక్షకుడికి రుచించదు. ప్రీక్లైమాక్స్‌లో 'అరుంధతి' ఛాయలు కనిపిస్తాయి. పతాక సన్నివేశాల్లో భైరవి, తిరుపతి ప్రేతాత్మ మధ్య జరిగే ఓ భీకర పోరు, మాస్ మూమెంట్స్ ప్రేక్షకుల్ని కాస్త మెప్పిస్తాయి. చివరిలో ట్విస్ట్ ఇచ్చి మూడో భాగానికి బాటలు వేశాడు దర్శకుడు.

### ఎవరెలా చేశారంటే..

నాగసాధువుగా భైరవి పాత్రలో తమన్నా కనిపించిన తీరు ఆకట్టుకుంది. ముఖ్యంగా ఆమె గెటప్ చక్కగా కుదిరింది. కానీ, ఆ పాత్రకు తగ్గ గాంభీర్యం.. హీరోయిజం తన నటనలో కనిపించలేదు. పైగా ఆమె పాత్ర పూర్తిగా ద్వితీయార్ధానికే పరిమితమవ్వడం ప్రేక్షకుల్ని ఒకింత అసంతృప్తికి గురి చేస్తుంది. అయితే పతాక ఘట్టాల్లో ఆమె నటన కట్టిపడేస్తుంది. ఇక ప్రధాన ప్రతినాయకుడిగా తిరుపతి పాత్రలో వశిష్ఠ మరోసారి అలరించాడు. తను తెరపై కనిపించేది తక్కువ సేపే అయినా గంభీరమైన గొంతుతో ఆద్యంతం తన ప్రభావాన్ని చూపించాడు. రాధగా హెబ్బా పటేల్‌కు ఈ కథలో అంత ప్రాధాన్యమేమీ లేదు. మురళీ శర్మ, నాగ మహేశ్, శరత్ లోహితాశ్వ తదితరుల పాత్రలన్నీ పరిధి మేరకు ఉంటాయి. సంపత్ నంది రాసుకున్న కథలో బలమైన ఎలిమెంట్ లేదు. దర్శకుడు అశోక్ తనవంతు ప్రయత్నం బాగానే చేశాడు. గ్రాఫిక్స్ ఆకట్టుకుంటాయి. అజనీష్ లోకనాథ్ సంగీతం, సౌందర్ రాజన్ ఛాయాగ్రహణం ఈ

# లోకల్ ట్రైన్‌లో ఆ హీరోయిన్‌కి చేదు అనుభవం..






సినీ సెలబ్రిటీలు కూడా కొన్ని సార్లు విచిత్ర పరిస్థితులు ఎదుర్కొంటూ ఉంటారు. సోషల్ మీడియా ద్వారానో లేదంటే పలు ఇంటర్వ్యూలలోనో తమకి ఎదురైన చేదు అనుభవాల గురించి వివరిస్తూ ఉంటారు. నటి మాళవిక మోహనన్‌కి కూడా విచిత్ర పరిస్థితి ఎదురైందట. మాళవిక మోహన్ హిందీ, కన్నడతో సహా పలు భాషల్లో నటించారు. సినీ సెలబ్రిటీలు కూడా కొన్ని సార్లు విచిత్ర పరిస్థితులు ఎదుర్కొంటూ ఉంటారు. సోషల్ మీడియా ద్వారానో లేదంటే పలు ఇంటర్వ్యూలలోనో తమకి ఎదురైన చేదు అనుభవాల గురించి వివరిస్తూ ఉంటారు. నటి మాళవిక మోహనన్‌కి కూడా విచిత్ర పరిస్థితి ఎదురైందట. మాళవిక మోహన్ హిందీ, కన్నడతో సహా పలు భాషల్లో నటించారు. ముంబైలో పుట్టి పెరిగిన మాళవిక మోహన్, దక్షిణ భారతంలోనే ఎక్కువ అవకాశాలు పొందారు. ఇటీవల ఈ అమ్మడు హాట్ కామెంట్స్ చేస్తూ వార్తలలో నిలుస్తూ ఉన్నారు. ఓ ఇంటర్వ్యూలో దక్షిణ భారత సినిమా దర్శక నిర్మాతల ఆసక్తి గురించి మాట్లాడుతూ వారు నాభిపై ఎక్కువ ఫోకస్ పెడతారని, నాభిని జూమ్ చేసి చూపిస్తారని, క్లోజప్ షాట్‌లు తీస్తారని అది చాలా ఇబ్బందిగా ఉంటుందని పేర్కొంది. అలానే తనతో, తన స్నేహితులతో ఇబ్బందికరంగా ప్రవర్తించడం గురించి ఓపెన్ అయింది. ముంబయిలో ఓ రోజు రాత్రి నా స్నేహితులతో కలిసి లోకల్ ట్రైన్‌లో జర్నీ చేస్తుండగా, ఆ సమయంలో మేము కాకుండా ఆ కంపార్ట్‌మెంట్‌లో ఎవరు లేరు ..ఆ టైంలో ఓ వ్యక్తి అందులోకి వచ్చేందుకు యత్నించాడు. కంపార్ట్‌మెంట్ వద్ద ఉన్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అంటూ సైగలు చేయడంతో నేను, నా ఫ్రెండ్స్ భయపడ్డాం. మాకు ఏం చేయాలో అర్థం కాక వణికిపోయాం. దాదాపు 10 నిమిషాల తర్వాత వేరే స్టేషన్ రాగానే అక్కడ కొంతమంది ప్రయాణికులు మా కంపార్ట్‌మెంట్‌లో ఎక్కారు. అప్పుడు మేము ఊపిరి పీల్చుకున్నాం అని మాళవిక చెప్పుకొచ్చింది. 21 ఏళ్లకే హీరోయిన్‌గా కెరీర్ మొదలు పెట్టిన తాను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో లుక్స్ పరంగా విమర్శలు ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చింది. తన తొలి సినిమా రిలీజ్ అయ్యాక చాలా సన్నగా ఉన్నానని ఎంతో మంది ట్రోల్ చేశారట. 'ఫస్ట్ సినిమా తర్వాత నా శరీరాకృతి ఎంతో మారింది. కొంచెం బొద్దుగా మారిన తర్వాత కూడా విమర్శించారు. దక్షిణాది చిత్రాల్లో కనిపించాలంటే అమ్మాయి కాస్త బొద్దుగా ఉండాలి. హీరోయిన్స్ బొడ్డు మీదే ఎక్కువగా ఫోకస్ పెడతారు అంటూ కామెంట్స్ చేసింది.. హీరోయిన్స్ కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు అంటూ మాళవిక కామెంట్స్ చేసింది. మాళవిక ప్రభాస్ లేటెస్ట్ మూవీ 'ది రాజాసాబ్'తో తెలుగులోకి

# ఈటీవీ విన్' ఈ వారం కథ: 'వెండి పట్టీలు' ఆకట్టుకుందా?

బాలాదిత్య, లతా రెడ్డి, బేబీ జైత్ర వరేణ్య ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'వెండి పట్టీలు'. 'ఈటీవీ విన్' కథాసుధ సిరీస్‌లో భాగంగా వచ్చిన ఈ కథేంటంటే? ప్రముఖ ఓటీటీ 'ఈటీవీ విన్' కథాసుధ సిరీస్‌లో భాగంగా ప్రతి ఆదివారం ఓ కథ ప్రేక్షకుల ముందుకొస్తున్న సంగతి తెలిసిందే. అలా ఈవారం వచ్చిన స్టోరీ 'వెండి పట్టీలు' . బాలాదిత్య , లతా రెడ్డి, బేబీ జైత్ర వరేణ్య ప్రధాన పాత్రల్లో సతీశ్ వేగేశ్న తెరకెక్కించారు. మరి, 'వెండి పట్టీలు' ద్వారా ఏం చెప్పారు? వీరబాబు (బాలాదిత్య) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటాడు. భార్య సీత (లతా రెడ్డి), కుమార్తె బుజ్జమ్మ (బేబీ జైత్ర). ఓ రోజు ఆడుకుంటూ స్నేహితురాలి కాలి పట్టీలను ఆసక్తిగా చూస్తుంది బుజ్జమ్మ. 'ఒక్కసారి పెట్టుకుని ఇచ్చేస్తా' అని బుజ్జమ్మ అడగ్గా ఆ చిన్నారి ఇవ్వదు. మీ నాన్నను కొనమని అడుగు అని చెబుతుంది. దీంతో, అలిగిన బుజ్జమ్మ ఇంటికొచ్చి.. 'వెండి పట్టీలు కావాలి నాన్నా' అంటూ జరిగిన విషయం చెబుతుంది. కొన్ని రోజుల్లోనే పంట చేతికొచ్చేస్తుందని, డబ్బు అందగానే కొంటానని మాటిస్తాడు. కానీ, అకాల వర్షంతో పంట తడిసిపోతుంది. పెట్టుబడి కూడా దక్కని దుస్థితి. మరి, ఆశతో అడిగిన బుజ్జమ్మకు వీరబాబు పట్టీలు కొనిచ్చాడా? కుమార్తె ఆనందం కోసం సీత ఏం చేసింది?

### ఫ్రీగా స్ట్రీమ్ అవుతున్న 'ఈటీవీ విన్' కథలు: 'లైఫ్ పార్ట్‌నర్', 'ఉత్తరం' నేపథ్యమేంటంటే?

బాల్యంలో ఏదైనా వస్తువు కొనివ్వమని అడిగితే అమ్మానాన్న వద్దనడం, మనం మారాం చేస్తే ఇక తప్పదన్నట్టు వారు కొనడం.. మధ్యతరగతి కుటుంబాల్లో ఇది సాధారణం. అయితే, ఆ సమయంలో తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి మనకు తెలియదు. మరి, పెద్దయ్యాక ఎప్పుడైనా వాళ్ల కష్టాన్ని గుర్తించామా? ఈ మట్టికథ 'వెంటీ పట్టీలు' చిన్ననాటి జ్ఞాపకాలు, మన కోసం పేరెంట్స్ పడిన కష్టాల్ని గుర్తుచేస్తుంది. ఈ కథలో.. తాను అడిగిన దాన్ని కొనివ్వగలిగే ఆర్థిక స్తోమత కుటుంబానికి ఉందా, లేదా? అన్న కోణంలో ఆలోచించే వయసులో బుజ్జమ్మ లేదు. 'చిన్న పిల్లే కదా! అయినా ఎవరో పెట్టుకున్న పట్టీలు చూసి కొనిమని అడిగితే కొనాలా?' అని రెండు దెబ్బలు కొట్టే మనస్తత్వం వీరబాబుది కాదు. అలాంటి వ్యక్తి తన గారాలపట్టీ పట్టీలు



కోసం చేసే ప్రయత్నం, కుమార్తె చిరు నవ్వులు చూసేందుకు తల్లి చేసే త్యాగం హృదయాన్ని హత్తుకుంటాయి. వీరబాబు పాత్ర ద్వారా రైతన్నల సమస్యలు తెరపైకి తీసుకొచ్చారు. పంటపై ఆశలు పెట్టుకున్న రైతు అకాల వర్షం కారణంగా ఎంత బాధను అనుభవించాల్సి వస్తుందో కళ్లకు కట్టినట్టు చూపించారు. 'రైతే రాజు అంటారు కదా. అంటే నేను రాణి' అంటూ సీత పాత్ర చెప్పే మాట ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. బాలాదిత్య, లత, బేబీ జైత్ర నటన, పల్లెటూరి వాతావరణం, నేపథ్య సంగీతం విశేషంగా ఆకట్టుకుంటాయి. నిడివి: 34 నిమిషాలు. గత ఆదివారం విడుదలైన 'లవ్ యూ నానమ్మ' కథ కోసం క్లిక్ చేయండి..

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com